# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 24, మే 2025 16 పేజీలు


## ప్రైవేట్ కు దీటుగా అత్యుత్తమ
# వైద్య సేవలు అందించండి

- అత్యాధునిక వైద్యానికి కేరాఫ్ ప్రభుత్వాసుపత్రులు
- వైద్యాధికారులు పనితీరుమరింత మెరుగుపరుచుకోండి
- ప్రభుత్వ ఆసుపత్రిల్లో డెలివరీలపై ప్రత్యేక దృష్టి సారించండి
- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోండి : కలెక్టర్ పమేలా



కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: కరీంనగర జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వాటిని వినియోగించుకునేలా వైద్యాధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యుత్తమైన వైద్య సేవలు అందించాలని మెడికల్ ఆఫీసర్లకు సూచించారు.మంచి పేరు తీసుకురావాలని, ప్రభుత్వాసుపత్రులపై గౌరవం పెంచాలన్నారు.

2 లో..

## బిజెపి, బిఆర్ఎస్
# వేరువేరు కాదు..



కవిత లేఖపై బిఆర్ఎస్ ఎందుకు స్పందించడం లేదు : మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: బిఆర్ఎస్ రజతోత్సవ సభ అనంతరం మాజీ ఎంపీ కవిత నేరుగా ఓ లేఖలో సొంత పార్టీ అధ్యక్షుడిపై చేసిన విమర్శలపై ఎందుకు ఆ పార్టీ నాయకులు స్పందించడం లేదని రాష్ట్ర బిసి సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు... 2001 నుండి పార్టీలో ఉన్నవారిని సభలో ఎందుకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వలేదు,బిజెపి పార్టీపై సరైన విమర్శలు ఎందుకు చేయలేదనీ ఆ లేఖలో కవిత రాసినట్లు చెప్పు కొచ్చారు.

2 లో..



## వరస ఎన్‌కౌంటర్లతో
# ఉక్కిరిబిక్కిరి

- మావోయిస్టులపై కొనసాగుతున్న దాడులు
- మూడు రోజుల్లో 32 మంది మృత్యువాత
- జాగా (గడ్చిరోలి) జిల్లా మహారాష్ట్రలో నలుగురు..
- సుక్మా జిల్లాలో ఒకరు మృతి

హుజూరాబాద్ జమ్మికుంట ఆర్సీ ప్రభాతవార్త : టార్గెట్ 2026 మార్చి 31ని యుద్ధ ప్రాతిపదికన అమలు చేస్తుంది కేంద్ర ప్రభుత్వం.అనుకున్న సమయానికల్లా ముగింపు పలకాలని భీష్మించుకుంది. వరుసగా మూడు రోజుల్లో భద్రతా బలగాలు మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 32 మంది మావోయిస్టులు మరణించారు.

# వరస ఎన్‌కౌంటర్లతో ఉక్కిరిబిక్కిరి

## మావోయిస్టులపై కొనసాగుతున్న దాడులు

## మూడు రోజుల్లో 32 మంది మృత్యువాత

## జాగా (గడ్చిరోలి) జిల్లా మహారాష్ట్రలో నలుగురు..

## సుక్మా జిల్లాలో ఒకరు మృతి

**ములుగు జిల్లా క్రైం బ్యూరో:** టార్గెట్ 2026 మార్చి 31న యుద్ధ ప్రాతిపదికన అమలు చేస్తుంది కేంద్ర ప్రభుత్వం.అనుకున్న సమయానికల్లా ముగింపు పలకాలని బీష్మించుకుంది. వరుసగా మూడురోజుల్లో భద్రతా బలగాలు మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 32 మంది మావోయిస్టులు మరణించారు. బుధవారం నారాయణ్ పూర్ జిల్లా మాడ్ అడవులలో జరిగిన ఎదురుకాల్పులలో మావోయిస్టు పార్టీ అగ్రనేత, కేంద్రకమిటి ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు పార్టీ పత్రిక జంగ్ ఎడిటర్ నాగేశ్వరరావు లతో సహా 27 మందిని హతమార్చిన సంఘటన నుండి మావోయిస్టులు కోలుకోకముందే వారిపై మరిన్ని దాడులు జరుగుతున్నాయి. తాజా గా గురువారం బీజపూర్ జిల్లా తుమ్రెల్ అటవీప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పులలో ఒక మావోయిస్టు ఒక డిఆర్జి జవాన్ మృతి చెందారు. శుక్రవారం సుక్మా జిల్లా కిష్టారం అటవీప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పులలో ఒక మావోయిస్టు మృతి చెందారు. మహారాష్ట్ర ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులోని గడ్చిరోలీ జిల్లా కవండే నెల్గుండ అటవీప్రాంతంలోని ఇంద్రావతి నది ఒడ్డున జరిగిన ఎదురుకాల్పులలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఇంద్రావతి నది ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే నిఘా వర్గాల సమాచారంతో డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ రమేష్ ఆధ్వర్యంలో సి 60 కు చెందిన 12 బృందాలు సిఆర్పీఎఫ్ బలగాలు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహిం చాయి. కవండె నెల్గుండ అటవీప్రాంతంలో మావోయిస్టులు ఎదురుపడటంతో ఇరువర్గాల నడుమ హోరాహోరీగా కాల్పులు జరిగాయి.ఈ ఎదురుకాల్పులలో నలుగురు మావోయిస్టులు మృతిచెందగా వారి మృత దేహాలను భద్రతా బలగాలు స్వాధీన పరుచుకున్నారు. సంఘటనా ప్రాంతం నుండి ఒక ఆటోమెటిక్ కార్గో రైఫిల్, రెండు 303 రైఫిల్స్, ఒక రివాల్వర్, పక వాకీటాకీ, మావోయిస్టు సామగ్రి, విప్లవ సాహిత్యం స్వాధీన పరుచుకు న్నారు. తప్పించుకున్న మావోయిస్టుల కొరకు కూంబింగ్ కొనసాగుతున్నట్లు పోలీస్ వర్గాలు తెలిపాయి.మృతిచెందిన వారిలో సన్ను మాస పుంగటి బమ్రా గఢ్ ఏరియా కమిటి మెంబర్ సురేష్ వద్దే విజ్జో కరుణ అనే ఇద్దరు మహిళలు మృతిచెందినట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు.

## అత్యాధునిక వైద్యానికి కేరాఫ్ ప్రభుత్వాసుపత్రులు

మొదటిపేజీ తరువాయి

శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పీహెచ్‌సీల మెడికల్ ఆఫీసర్లు,వివిధ విభాగాల ప్రోగ్రాం ఆఫీసర్లతో వైద్యశాఖ పనితీరు,మాతా శిశు సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా పనితీరును అడిగి తెలుసుకున్నారు. అత్యుత్తమ వైద్య సేవలు, డెలివరీల ప్రోత్సాహం, అసంక్రమిత వ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు.. ప్రజలకు ఏ రకంగా వైద్య సేవలు అందిస్తే ఆదరణ లభిస్తుందో అన్న అంశాలపై జిల్లా కలెక్టర్ కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యానికి నిలయాలు ప్రభుత్వ ఆస్పత్రులు అని,వాటిని ఇంటిని చూసుకున్నట్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆస్పత్రులు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు వస్తారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ప్రజలు ఈ సేవలను ఉపయోగించుకునేలా మరింత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యాధికారులు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని, తద్వారా ప్రజల్లో మంచి గుర్తింపు తీసుకురావాలని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా అసంక్రమిత వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న మందులను క్రమం తప్పకుండా అందించాలని తెలిపారు. రోగులు ఇబ్బం దులు పడకుండా మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రోగులు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శుక్రవారం గ్రామసభకు సంబంధించి రిపోర్టులు గ్రామపంచాయతీలు వారిగా సేకరించాలని ఆదేశించారు. తద్వారా ఆయా గ్రామాల్లో వ్యాధులను తొలి దశలోనే గుర్తించే అవకాశం ఉంటుందని, ఆ మేరకు వ్యాధిగ్రస్తులకు అత్యుత్తమ వైద్యం అందించేందుకు మంచి అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా మహిళలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. మహిళలు ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలు అత్యధికంగా జరిగేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి డబ్బులు వృధా చేసుకోవద్దని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను ఉపయో గించుకోవాలని కలెక్టర్ సూచించారు. రాబోయే వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా యాంటీ డెంగీ.. మలేరియా నియంత్రణకు మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రోగ్రాం ఆఫీసర్లు, ఇతర వైద్యాధికారులు తరచూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేయాలని, తద్వారా మరింత మెరుగైన సేవలు అందిం చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో వెంకట రమణ, డిసిహెచ్ వీరారెడ్డి, డెమో రాజగోపాల్, ఇతర వైద్యాధి కారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు, పాల్గొన్నారు.

# వేద ఘోషల మధ్య స్వామివారికి ప్రత్యేక హారతి.....

## కాశీ పండితుల ఆధ్వర్యంలో నిర్వహణ...

**కాళేశ్వరం,మే 23, ప్రభాతవార్త :** శుక్రవారం ఉదయం కాశీ నుండి విచ్చేసిన పండితుల ఆధ్వర్యంలో కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో హారతి కార్యక్రమం నిర్వహించబడింది. సరస్వతి నవరత్న మాలా హారతి ఉత్సవాల నేపథ్యంలో ఈ ప్రత్యేక హారతి కార్యక్రమం శోభాయమానంగా జరిగింది ప్రారంభంగా వేదఘోషల మధ్య స్వామి వారికి పూర్ణాహుతులతో హారతి సమర్పించారు. ఆలయ ప్రాంగణం పుణ్యవాతావరణంతో మార్మోగింది. కాశీ పండితులు ఆలయ ఆచార సంప్రదాయాల మేరకు హారతి నిర్వహించి, భక్తులకు దివ్యానుభూతిని కలిగించారు.ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమం అనంతరం పూజారులకు ఘన స్వాగతం పలికారు.ఈ హారతి కార్యక్రమం సరస్వతి నవరత్న మాలా ఉత్సవాల్లో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచింది.

# భక్తులతో ముచ్చటిస్తూ పలకరిస్తూ..

## సరస్వతి పుష్కర ఏర్పాట్ల అభిప్రాయాలను తెలుసుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ...

**కాళేశ్వరం, మే 23, ప్రభాతవార్త :** రాహుల్ శర్మ శుక్రవారం సరస్వతి ఘాట్, సరస్వతి నవరత్న మాలా హారతి, ఇతర ప్రధాన పుష్కర స్నాన ఘాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులతో ప్రత్యక్షంగా ముచ్చటిస్తూ, ఏర్పాట్లపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. భక్తులను ఎలాంటి ఇబ్బందులు సౌకర్యాలు ఎలా ఉన్నాయి, ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారాఅని అడిగి తెలుసుకున్నారు. భక్తుల సౌకర్యాల కోసం అందుబాటులో ఉన్న ఏర్పాట్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.పుష్కర స్నానాలను భక్తులు ఆచరిస్తుండగా వారికి ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా కార్యక్రమాలు సాగుతున్నాయో అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న మూడు రోజులు పుష్కరాలు అత్యంత కీలకమని, భక్తుల రద్దీ రోజు రోజుకు పెరుగుతుండటంతో సదుపాయాల కల్పనలో అధికారులు మరింత నిమగ్నమై ఉండాలని ఆదేశించారు.అలాగే ఘాట్ల పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుతూ, వ్యర్థాలను తక్షణమే తొలగించే విధంగా పారిశుద్ధ్య కార్యక్రమాలను పకడ్బందిగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఆర్డిఓ రవి తదితరులు పాల్గొన్నారు.

# కాశీ పూజారులతో కలెక్టర్ రాహుల్ శర్మ సమావేశం....

## భక్తుల మన్ననలు పొందుతున్నారని కితాబు..

**కాళేశ్వరం, మే 23,ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం ఈఓ కార్యాలయంలో సరస్వతి నవరత్న మాలా హారతి నిర్వహిస్తున్న కాశీ పూజారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సరస్వతి పుష్కరాలు ప్రారం భం నుండి ప్రతి రోజు రాత్రి సరస్వతి నవరత్న మాలా హారతి కార్య క్రమం దిగ్విజయంగానిర్వహిస్తున్నారని అభినందించారు. గత ఎని మిది రోజులుగా సరస్వతి ఘాట్ వద్ద సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమం విశేషంగా భక్తుల మన్ననలు పొందుతుందని తెలిపారు. ఇది మన సాంస్కృతిక వారసత్వానికి నిదర్శనమని అన్నారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్, డిపిఓ వీరభద్ర, ఈఓ మహేష్ పాల్గొన్నారు.

# బిజెపి,బిఆర్ఎస్ వేరువేరు కాదు..

## మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ రజతోత్సవ సభ అనంతరం మాజీ ఎంపీ కవిత నేరుగా ఓ లేఖలో సొంత పార్టీ అధ్యక్షుడికిపై చేసిన విమర్శలపై ఎందుకు ఆ పార్టీ నాయకులు స్పందించడం లేదని రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు...2001 నుండి పార్టీలో ఉన్నవారిని సభలో ఎందుకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వలేదు,బిజెపి పార్టీపై సరైన విమర్శలు ఎందుకు చేయలేదనీ ఆ లేఖలో కవిత రాసినట్లు చెప్పుకొచ్చారు.శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో పొన్నం ప్రభాకర్ ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడారు..కవిత లేఖపై పార్టీ అధ్యక్షుడు కేసీఆర్,వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,హరీష్ రావు లు ఎందుకు మాట్లాడడం లేదన్నారు.గతంలో తెలంగాణ రాష్ట్రంలో సగటు మనిషికి ఉన్న అనుమానం,కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలకు నిజ నిర్ధారణ జరిగే విధంగా కవిత లేఖ ఉందన్నారు.కవిత అడిగిన ప్రశ్న పార్టీలోని కొంత మంది బీజేపీతో ఎందుకు స్నేహపూర్వకంగా ఉంటున్నారనీ ప్రశ్నించారన్నారు.గతంలో 10 సంవత్సరాలు కేంద్రంలో బీజేపీతో బిఆర్ఎస్ ఎందుకు స్నేహంగా ఉన్నారని కాంగ్రెస్ అడిగితే అప్పుడు రాజకీయం అన్నారు..ఇంత పెద్ద ఎత్తున కేంద్రం రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న దేశ వ్యాప్తంగా బీజేపీ ప్రభుత్వం తప్పు చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎందుకు ప్రశ్నించడం లేదని కాంగ్రెస్ అడిగితే ఇప్పుడు రాజకీయం అంటున్నారు.నేడు కవిత లేఖలో అడుగుతున్న ప్రశ్నలకు బిఆర్ఎస్ జవాబు చెప్పాలన్నారు.ప్రజాస్వామ్యానికి అవకాశం లేని పార్టీ బిఆర్ఎస్ అని ఆరోపించారు.పార్టీ అధ్యక్షుడు, సొంత కూతురు, సామాన్య కార్యకర్తలకు కలవడం లేదు,ప్రజలకు అందుబాటులో ఉండడం లేదన్నారు.కార్యకర్తల కష్టాలు పంచుకోవడం లేదన్నారు.అంతపెద్ద బిఆర్ఎస్ సభలో 2001 నుండి పార్టీ లో ఉన్న సీనియర్ లకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని,కవిత లేఖలో లేవనెత్తిన అంశాలపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ట్రబుల్ షూటర్ అని చెప్పే హరీష్ రావు,అధ్యక్షుడు కేసీఆర్ సమాధానం చెప్పాలన్నారు.మేము ముందు నుండి చెప్తున్నాం బీజేపీ,బిఆర్ఎస్ వేరువేరు కాదు అని అన్నారు.ఢిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తీ లాగా వ్యవహరిస్తున్నారనీ విమర్శించారు.అందుకు కవిత రాసిన లేఖ ఆధారమని తెలిపారు.బిఆర్ఎస్ కు, బీజేపీతో లోపాయికారి ఒప్పందం ఉందా అనే విషయాన్ని ఆ పార్టీ వాళ్ళే ప్రజలకు తెలపాలన్నారు .హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి నామినేషన్ వేస్తే, బిఆర్ఎస్ మద్దతు ఇస్తామని చెప్పారని ఆరోపించారు.గత పార్లమెంట్ ఎన్నికల్లో చేతులెత్తేసి బిఆర్ఎస్ పార్టీని బీజేపీ కి సరెండర్ చేశారనీ,ఆరోజు మేము మాట్లాడితే రాజకీయ విమర్శలు అన్నారనీ విమర్శించారు.బిజెపి ప్రత్యామ్యం అని బిఆర్ఎస్ పార్టీ ఎదుగుతున్న సందర్భంలో సరెండర్ చేస్తున్నామని కవిత అడుగుతున్న ప్రశ్నలకు పార్టీ అధ్యక్షుడు సమాధానం ఆయన డిమాండ్ చేశారు.బిజెపి,బిఆర్ఎస్ నాయకత్వం స్పందించాలన్నారు.బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ ఉన్నప్పుడు బిఆర్ఎస్, బిజెపి రాజకీయ అగ్రిమెంట్ ప్రకారం కేసీఆర్ సూచన మేరకే కిషన్ రెడ్డి అధ్యక్షుడు అయ్యారనీ ఆరోపించారు.దేశ బడ్జెట్ లో తెలంగాణకు రూపాయి ఇవ్వకపోతే, విభజన హామీలు అమలు కాక,సీలేరు ప్రాజెక్ట్ ఎత్తుకుపోతే ఎందుకు మౌనంగా ఉన్నారో,రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.ఆ విషయాలు డైవర్షన్ చేయడానికి కేటీఆర్ చిట్ చాట్ చేశారని తెలిపారు.నేషనల్ హెరాల్డ్ పత్రికపై ఈడి పేరుతో వేధింపులు జరుపుతున్న కేసు,ఇది ముమ్మాటికి బీజేపీ వేధింపు కార్యక్రమమని వ్యాఖ్యానించారు. ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ,సోనియా గాంధీ ,రాహుల్ గాంధీ లు సంపాదించుకోవాలనుకుంటే లెక్క కాదు దేశంలో 50 మందినీ ముఖ్యమంత్రులు ,ప్రధాన మంత్రులను చేసిన ఘనత వారికే దక్కిందన్నారు.వారు సంపాదించుకోవాలి అనుకుంటే ఎంతసేపు పడుతుంది అని ప్రశ్నించారు.కేటీఆర్ బీజేపీ డైరెక్షన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు.కాళేశ్వరం కూలిన నాడు మీరే అధికారంలో ఉన్నారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీకి అంతర్గత ప్రజాస్వామ్యం ముందు నుండి ఉందన్నారు.ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్ పార్టీతో టచ్ లో ఉందనడం అపోహ మాత్రమే అని స్పష్టం చేశారు.కరీంనగర్ జిల్లాలోని శాతవాహన యూనివర్సిటీకి లా కాలేజ్, ఇంజనీరింగ్ కాలేజ్ తెచ్చా మన్నారు.ఇంటిగ్రేటెడ్ స్కూల్ తెచ్చాం,డంప్ యార్డ్ తొలగించే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు.ప్రజాస్వామ్యంలో అధికారంలో ఉంటే ఎక్కువ పని జరుగుతుందన్నారు. అధికారంలో లేకపోతే పని జరగదని కాదు అని వివరించారు.స్థానిక శాసన సభ్యుడు నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం సరికా దన్నారు. అభివృద్ధి జరిగితే,జరగకున్న మాదే బాధ్యత అని తెలి పారు. కరీంనగర్ జిల్లాల్ ఏ అభివృద్ధి జరిగిన కాంగ్రెస్ తోనే, యూని వర్సిటీనీ తెచ్చామన్నారు ..స్మార్ట్ సిటీ పేరుతో వందల కోట్ల బిల్లు బకాయిలు చేశారు, వాటిని మేమే చెల్లిస్తున్నామని తెలిపారు.మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ నిర్మిస్తున్నామని అన్నారు.మిగతా నియోజకవర్గాల మాదిరిగా కరీంనగర్ లో కూడా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని స్పష్టం చేశారు. కొత్తపల్లి మండలంబద్దిపల్లిలో 8 వేల ఇళ్ల కట్టించమన్నారు.డబుల్ బెడ్రూం పనులు ప్రారంభమై పెండింగ్ లో ఉన్న వాటిని పూర్తి చేస్తామని వెల్లడించారు.

# జిల్లాలో స్టాంప్ పేపర్‌ల దందా

**మహబూబాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లాలో స్టాంప్ వెండర్‌లు తమ ఇష్టారీతిలో వ్యవహరిస్తూ స్టాంప్ పేపర్‌లను అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజలను అడ్డంగా దోచుకుంటున్నారు. జిల్లాలో ప్రజ లు తమ అవసరాల నిమిత్తం క్రయవిక్రయాలకై స్టాంప్‌పేపర్‌లను కొనుగో లు చేద్దామని వెళితే స్టాంప్ పేపర్‌కు రెట్టింపు ధర తీసుకొని విక్రయిస్తు న్నారు. ఏ స్టాంప్ పేపర్ కొనుగోలు చేసినా దానికి రెట్టింపు ధర తీసుకోవ డం జరుగుతుంది. గురువారం బాధితుడు స్టాంప్ పేపర్ కొనుగోలు చేయడానికి తహశీల్దారు కార్యాలయ సమీపంలో ఉన్న వెంకటేశ్వర్లు అనే స్టాంప్ వెండర్ వద్దకు వెళ్లి రూ. 20స్టాంప్ పేపర్ ఇవ్వాలని కొరగా అతడు రూ. 40ఇవ్వాలని చెప్పారు. ఇదేంటి ప్రభుత్వం మీకు కమిషన్ ఇస్తుంది కదా రెట్టింపు ధర ఎందుకు వసూలు చేస్తున్నారని అడుగగా అదంతా మీకేందుకు మీకు అవసరం ఉంటే తీసుకో లేదంటే లేదు జిల్లాలో ఎక్కడకు వెళ్లినా ఇదే ధర తీసుకోవడం జరుగుతుందని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. దీంతో బాధితుడు ఏం చేయలేక స్టాంప్‌పేపర్‌ను కొనుగోలు చేశా రు. ఇదే తరహాలో జిల్లాలో రోజుకు రూ.లక్షల్లో ప్రజల నుండి స్టాంప్ వెం డర్లు దోచుకుంటున్నారు. ఇట్టి విషయంపై సంబందిత ఉన్నతాధి కారులు చొరవ తీసుకొని అధిక ధరలకు స్టాంప్‌పేపర్‌లు విక్రయిస్తున్న స్టాంప్ వెండర్‌ల లైసెన్స్‌లను రద్దు చేసి న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# సహకార సంఘాల సీఈఓల బదిలీ నిలిపివేయాలి

## పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సీఈఓ. కార్యదర్శుల బదిలీలను నిలిపి వేయాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కేడీసిసిబి రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు రవీందర్రావుకు,జిల్లా సహకార సంఘాల అధికారిని శ్రీమాలకు సూచించారు. శుక్రవారం పట్టణంలోని నూతన కేడీసీసీ బ్యాంకు భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సుల్తానాబాద్ మండలంలోని ఐదు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సొసైటీ కార్యదర్శులు పనితీరు బాగుందని సంఘాలల్లో రైతులకు అనేక కార్యక్రమాలను చక్కగా నిర్వహిస్తున్నారని మొన్న జరిగిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎంతో శ్రమకు గురై రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ధాన్యం తూకంలో కటింగులు లేకుండా కొనుగోలు కేంద్రాల



నిర్వహణ బాధ్యతను ఎంతో గొప్పగా నిర్వహించారని వారిని అభినందించారు. సీఈఓ ల బదిలీల ను ఆపేయాలని సూచించారు.

## సింగరేణి ఆర్జీ 2ను సందర్శించిన జిఎం ఐఅండ్‌పిఎం కార్పొరేట్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఏరియాను ఐఅండ్‌పిఎం కార్పొరేట్ జిఎం ఎస్.మధుసూదన్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం వెంకటయ్యతో సమావేశమైన ఏరియాలోని ఉత్పత్తి, ఉత్పాదకత, కార్పొరేట్‌లో ఉన్న ఫైల్స్‌కు సంబంధించిన విషయాలపై చర్చించారు. ఐఅండ్‌పిఎం కార్పొరేట్ జిఎంగా బాధ్యతలు స్వీకరించి మొదటి సారిగా ఆర్జీ 2 ఏరియాకు వచ్చిన ఆయనకు ఈ సందర్భంగా ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ నరసింహారావు, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, డిజిఎం పర్సనల్ అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, బేస్ వర్క్ షాప్ ఇన్‌చార్జ్ జనార్దన్, ఎస్ఈ పర్చేస్ పండరీనాథ్, సీనియర్ ఎస్టేట్ అధికారి జె.సునీత, డివైపిఎం వంశీధర్, ఐటి ప్రోగ్రామర్ అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లులో ధాన్యాన్ని సకాలంలో దించుకోవాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



రైస్ మిల్లుల్లో ధాన్యాన్ని సకాలంలో దించుకొని ప్రభుత్వం అందించిన ధాన్యానికి సంబంధించిన సీఎంఆర్ రైస్ ను నిర్దేశిత గడువులో సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం కలెక్టర్ మండలంలోని పూసాల లోని మిథిలా ఇండస్ట్రీ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలను పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాతే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలిస్తున్నామని, మిల్లుల్లో ధాన్యం వేచి ఉండకుండా వెంటనే దించుకోవాలని, ఎక్కడ ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, డి.టి.సి.ఎస్.లు మహేష్, రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

### -ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 2ఎ గనిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను యాజమాన్యంతో మాట్లాడి పరిష్కారం చేస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యంగా క్యాంటీన్‌లో కార్మికులు టీ టిఫిన్లు చేసే సమయంలో సీటింగ్ సౌకర్యం లేదని, నిలబడి టిఫిన్లు చేయడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని, అదేవిధంగా మైన్‌కు వచ్చే దారిలో బొగ్గు కుప్పలు ఉన్నాయని, వాటి వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వాటిని తొలగించే విధంగా యాజమాన్యంతో మాట్లాడి పరిష్కారం చేయాలని కార్మికులు కోరారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను, పిట్ సెక్రటరీ కారంపూడి వెంకన్న, నాయకులు ఎరవెల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## డయాలసిస్ పేషంట్‌కు ఆపన్న హస్తం

గోదావరిఖని, ప్రభాతవార్త:




గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని శ్రీరామ విద్యానికేతన్ హైస్కూల్ కరస్పాండెంట్ సూర్యదేవర జ్యోతి వెంకటేశ్వరరావు 44వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా తిలక్ నగర్‌లో నివాసముండే గద్దల రాజ్ కుమార్ డయాలసిస్ వ్యాధితో బాధ పడుతుండగా, ప్రతి నెల పెన్షన్ రూపంలో రూ.521 ఇస్తానని మాట ఇచ్చారు. శుక్రవారం రాజుకుమార్‌కు పెన్షన్ డబ్బులు రూ.521 అందజేశారు. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి అతన్ని ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భరోసా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు నసీమా పాల్గొన్నారు.

## రైతులు జీలుగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

### మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేశం

చందుర్తి మే 23 ప్రభాతవార్త: రైతులు జీలుగా విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీవైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం అన్నారు, చందుర్తి రైతు వేదికలో రైతులకు జీలుగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందుర్తి మండల రైతులకు పచ్చిరొట్ట విత్తనాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందని అన్నారు.రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ తీసుకొని వెళ్లి ఆయా గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారితో నిర్ధారణ చేయించుకొని జీలుగా విత్తనాలను నిర్ణయించిన ధరకు పొందాలని అన్నారు,ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఈసరి శ్రీనివాస్,మర్రి కృష్ణ, నాగుల శంకరయ్య,మండలంలోని అన్ని క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి డెయిలీ మార్కెట్ సముదాయం వద్ద వర్షానికి తడిసి అచేతన స్థితిలో పడున్న గుర్తు తెలియని సుమారు 40 సంవత్సరాల వయస్సు గల మగ వ్యక్తిని గురువారం రాత్రి పెద్దపల్లి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. అతని మృతదేహాన్ని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చు రీలో భద్ర పరిచారు. మృతుడు నలుపు రంగు వెంట్రుకలు, గడ్డం కలిగి సుమారు 40 సంవత్సరాల వయసు ఉంటుందని, తెల్లని గీతాలు గల బ్లూ కలర్ రౌండ్ టి షర్ట్, బ్లాక్ కలర్ పాయింట్ నడుముకు బెల్ట్ ధరించి ఉన్నాడని, ఎడమ చేవికి పోగు ఉందని, సమాచారం తెలిసిన వారు పెద్దపల్లి ఎస్ఐ 1 సెల్: 8712656506, ఎస్ఐ 2 సెల్: 8712656507 తెలియ జేయాలని అన్నారు.

## బద్దిపల్లి శివారులో దారి దోపిడి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: కొత్తపల్లి మండలం బద్దిపల్లి గ్రామ శివారులో ఒంటరిగా నడిచి వెళ్తున్న మహిళను బెదిరించి దోపిడీకి పాల్పడిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.శుక్రవారం ఉదయం 09:30 గంటల ప్రాంతంలో చింతకుంట నివాసిని మాంకాళి మీనా (37) కమాన్‌పూర్ గ్రామం నుండి కొండాపూర్‌లో జరుగుతున్న ఫంక్షన్‌కు వెళ్తుండగా బద్దిపల్లి శివారులో దోపిడీకి గుర య్యారు. ఉదయం 11:00 గంటల సమయంలో గుర్తు తెలియని ఒక మగ వ్యక్తి ఆమెను బెదిరించి, ఆమె వద్ద ఉన్న రూ. 4,000 నగదు గల సంచిని లాక్కొని పారిపోయాడు.బాధితురాలు కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకునేసరికి దొంగ అక్కడి నుండి పారిపోయాడు. బాధితురాలు ఇచ్చిన దరఖాస్తు మేరకు కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి నిందితును కోసం గాలిస్తున్నట్లు రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు.

## మహిళ అదృశ్యం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



నగరంలోని కిసాన్‌నగర్‌కు చెందిన ఒక మహిళ కనిపించకుండాపోయింది. పోలీసులు కథనం మేరకు కిసాన్‌నగర్‌కు చెందిన చెల్లోజు మమత 36 గురువారం రోజున ఇంట్లో నుండి ఎవరికి చెప్ప కుండా వెళ్ళిపోయినది. కుటుంబసభ్యులు ఎంత వెతికిన కనిపించక పోవడంతో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఇంట్లో నుండి వెళ్ళినప్పుడు మెరూన్ కలర్ చీర ధరించి వుందనీ సమాచారం తెలిసినవారు 3టౌన్ పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి తెలిపారు.

## రెండు నూతన షవల్స్‌ను ప్రారంభించిన జిఎం

గోదావరిఖని, ప్రభాతవార్త:




సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని ఓసిపి 5లో రూ.36.6కోట్ల వ్యయంతో కొనుగోలు చేసిన 3 క్యూబిక్ మీటర్ల సామర్థం గల రెండు నూతన షావెల్స్‌ను శుక్రవారం జిఎం డి.లలిత్ కుమార్ పూజలు నిర్వహించి ప్రారంభించారు. రెండు షావెల్స్‌కు మంజీరా, మానేరులుగా నామకరణం చేశారు. రానున్న రోజులలో ఈ షావెల్స్ ద్వారా మరింత బొగ్గు ఉత్పత్తి చేయటం జరుగుతుందని జిఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, పిఒ చంద్ర శేఖర్, బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోశం, ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, ఎస్ఓటు సాయి ప్రసాద్, మేనేజర్ పొనగోటి శ్రీనివాస్, రమేష్ బాబు, పెరుమాల శ్రీనివాస్, ఎస్‌సి సివిల్ వర ప్రసాద్, ఫిట్ సెక్రటరీ గుర్రం ప్రభుదాస్ తదితరులున్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



కోరుట్ల మండలంలోని మోహనరావు పేట గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో నెలల తరబడి జాప్యం చేస్తున్నారని, వరి పంట కోసి నెల రోజులు కావస్తున్నా ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు చేయట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం జరుగు తుందని ప్రభుత్వం గొప్పలు చెప్పడం తప్ప ఎక్కడా సమర్థవంతంగా జరగడం లేదని విమర్శించారు. నిన్న మొన్న కురిసిన అకాల వర్షాలకు వరి లో మొలకలు కూడా వచ్చాయని తొందరగా కొనుగోళ్లు చేయక రైతులకు ముప్పు తిప్పలు పెడుతన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాయంత్రం వేళలలో ఉరుములు, ఈదురు గాలులు కూడిన వర్షాలు కురవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. నియోజకవర్గంలో తూకం వేసిన ధాన్యం బస్తాలు నిల్వలు ఉన్నాయని, లారీల కోసం రైతులు ఎదురు చూసురున్నారని తెలిపారు. మరో పది రోజులు గడిస్తే వర్షాలు పడుతాయని, అప్పుడు ధాన్యం పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. అనంతరం గ్రామంలో హనుమాన్ దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపణ కార్యక్రమంలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు చీటీ వేంకట్రావు, దారిశెట్టి రాజేష్ లతో పాటు పలువురు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కోరుట్ల వార్త

## మేడిపెల్లి లో దహనమైన పశువుల కొట్టం

మేడిపల్లి, ప్రభాతవార్త :



మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన గోపు శోభ కు చెందిన పశువుల కొట్టం గురువారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో కాలిపోయింది. ఈ పశువుల కొట్టంలో వ్యవసాయానికి సంబంధించిన డ్రిప్ పైపులు, పీవీ సి పైపులు, వ్యవసాయ పనిముట్లు, ఇతర సామాగ్రి ఉందని, ఈ సామాగ్రి విలువ సుమారు 3 లక్షల 5వేల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితురాలు తెలిపారు. పశువుల కొట్టాన్ని స్థానిక తహసీల్దార్ పరిశీలించారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు సబ్ ఇన్స్పెక్టర్ దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బలగం రాజేష్, మార్గం నర్సారెడ్డి, సాయిని గంగారెడ్డి పాల్గొన్నారు.

## అలయన్స్ క్లబ్ జిల్లా క్యాబినెట్ ప్రమాణ స్వీకారం

కోరుట్ల, ప్రభాతవార్త :



అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ జగిత్యాల జిల్లా 271 క్యాబినెట్ ప్రమాణస్వీకారం కోరుట్లలోని నమః బాక్వెట్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అలై రాజుకుమార్ సక్సేనా, అలయన్స్ క్లబ్ ఫౌండర్ ,ఫాస్ట్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అలై తిరుపతిరాజు, ఫస్ట్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అలై బాల గంగాధర్ శాస్త్రి, ప్రెసిడెంట్ ఇన్నర్ వీల్ కమిటీ మెంబర్ అలై కటకం రాజేంద్రప్రసాద్, సౌత్ మల్టిపుల్ జాయింట్ ట్రెజరర్ అలై కటకం సురేందర్ నూతనంగా ఎన్నికైన అలయన్స్ క్లబ్ జగిత్యాల జిల్లా 271 గవర్నర్ అలై బండ్ల గజానందం ను, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్1అలై కటకం రాజశేఖర్ ను,వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్2 అలై అవదూత రజనీకాంత్, క్యాబినెట్ సెక్రటరీ అలై కొక్కుల శంకర్ ను, ట్రెజరర్ అలై కటకం సురేఖ, పి ఆర్ ఓ అలై బండ్ల మురళి ని అభినందించారు. ఈ సమావేశంలో వివిధ క్లబ్ ల పిఎస్టీలు, లైఫ్ మెంబర్స్, అలయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు .

## ఈద్గాలో మౌలిక సదుపాయాలు కల్పించాలంటూ వినతి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



బక్రీద్ పర్వదినం సందర్భాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈద్గా మైదానంలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ మజ్లిస్ అధ్యక్షుడు ఎం.ఎ. రఫీ, పార్టీ సభ్యులు మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈద్గా పండుగ రోజున వేలాది మంది ముస్లింలు ప్రార్థన కోసం హాజరయ్యే నేపథ్యంలో, ప్రాంగణంలో శుభ్రత, మంచినీరు, విద్యుత్, భద్రత వంటి సదుపాయాలను ముందస్తుగా కల్పించాలని కోరమన్నారు. గత సంవత్సరాల్లో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అబ్దుల్ వాజిద్, సీనియర్ లీడర్ రౌఫ్ రహీం, సమీర్, సురేష్, ముజాహిద్, కలీం, మున్నా, ఫయాజ్, మెహబూబ్ లియాఖత్, నహిద్ పాల్గొన్నారు.

## ఎస్సై అనిల్‌కు ఘన సన్మానం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :




ఉత్తమ ఎస్‌హెచ్‌ఓగా ఇబ్రహీం పట్నం పోలీస్ స్టేషన్ నుంచి డి జి పి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందు కున్న ఎస్ఐ అనిల్‌ను ఆర్య వైశ్య సంఘం మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు మైలారం రాంబాబు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 10 ఉత్తమ పోలీస్ స్టేషన్లో ఎస్‌హెచ్‌ఓలుగా ఎంపిక కాగా అందులో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం ఉత్తమ ఎస్ హెచ్‌ఓగా ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ ఎంపిక కావడం గర్వకారణం అన్నారు.. క్యూఆర్ కోడ్, సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో ఉత్తమ ప్రతిభ కనబరచి తెలంగాణ డిజిపి డాక్టర్ జితేందర్ చేతుల మీదుగా ఎస్ ఐ అనిల్ బెస్ట్ ఎస్‌హెచ్‌ఓగా అవార్డును, క్యాష్ రివార్డును హైదరాబాద్ డీజీపీ కార్యాలయంలో అందుకోవడం గొప్ప విషయం అని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సెక్రటరీ ఎల్మి రవి, క్యాషి యర్ దొంతుల లక్ష్మి ్ౖర నారాయణ, కోట కిరణ్ కుమార్, పడిగల శ్రీనివాస్, చింత లవకుమార్, సంతోష్, చిటిమెళ్ళి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రంలో అడవి పందుల బీభత్సం

కొనరావుపేట, ప్రభాతవార్త:



ఆరుగాలం శ్రమించే రైతన్నకు అన్ని కష్టాలు ఎదురవుతున్నాయి. కొనుగోలులో జాప్యంతో రైతులు ఒకవైపు నానా ఇబ్బందులు పడుతుంటే మరో వైపు అకాల వర్షాలు రైతు కంట కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇది ఇలా ఉంటే గురువారం రాత్రి కొనరావుపేట మండలం కేంద్రంలోని ఐకెపి కొనుగోలు కేంద్రంలో అడవీ పందులు బీభత్సవం సృష్టించాయి. కొనరావుపేట మండల కేంద్రంలోని ఐకెపి కొనుగోలు కేంద్రంలో అడవి పందులు గురువారం రాత్రి విరుచుకుపడ్డాయి. కొనుగోలు కేంద్రంలోని ఉన్న పని మహేష్ అనే రైతుకు చెందిన ధాన్యం కుప్పలపై అడవి పందులు విరుచుకుపడి సుమారు 20 ధాన్యానికి నష్టం చేశాయి. కొనుగోలు కేంద్రంలో అధికారులు ధాన్యం కొనుగోలులో చేస్తున్న జాప్యం వల్లనే తనకు నష్టం జరిగిందని, తనకు ప్రభుత్వం నష్టపరిహారం అందజేయాలని ఈ సందర్భంగా రైతు కోరారు.

## పదవి విరమణ పొందిన భారత సైనికులకు సన్మానం

మేడిపల్లి, ప్రభాతవార్త :



ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన సందర్భంగా మేడిపల్లి మండల ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణా కార్యక్రమం లో భాగంగా భోజనా విరామం సమయంలో భారత సైనికులకు అభినందనలు తెలియ జేస్తూ జడ్పీహెచ్ఎస్ మేడిపల్లి హైస్కూల్ నందు భారత సైనికులుగా పదవి విరమణ పొందిన మేడిపల్లి గ్రామానికి చెందిన బండారి రమేష్ మద్రాస్ రెజిమెంటల్, మెట్టు ప్రకాష్ ఎంఈసిహెచ్, ఐఎన్ఎఫ్, నాంపల్లి అంజయ్య ఎంఈసిహెచ్, ఐఎన్ఎఫ్, ప్రస్తుతం ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహిస్తుండగా వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేడిపల్లి మండల విద్యాధికారి లక్ష్మీ ్ౖర నరసయ్య మాట్లాడుతూ పదవి విరమణ పొందిన సైనికులు మేడిపల్లి పాఠశాల విద్యార్థులు అయినందుకు గర్వపడు తున్నామని అన్నారు. భారతదేశం సైన్యం లో విధులు నిర్వహించి పదవిరమణ పొందిన సైనికులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం వలన ప్రజలు మా వెంట ఉన్నారని ధైర్యంగా సైనికులు విధులు నిర్వహిస్తారని, పాఠశాల గురువుల మార్గదర్శకత్వం వల్లనే మేము ఆర్మీ లో చేరినామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ నాయకులు, బోయినిపల్లి ప్రసాద్ రావు, గడ్డం తిరుమల్ రెడ్డి, మునీందర్, ప్రవీణ్ సురేందర్ ,శ్రీనివాస్ వెంకటేష్ వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు,

## సింగరేణి ఆసుపత్రిలో జిఎం తనిఖీ

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఏరియా ఆసుపత్రిని ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో మందుల స్టోరేజీ స్థితి, పేషంట్‌లకు అందుతున్న మందుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పేషెంట్‌లకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. క్యాజువాలిటీ వార్డును సందర్శించి అక్కడ పేషెంట్‌లకు అందుతున్న వైద్య సేవల గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. జిఎంతోపాటు డివైసిఎంఓ డాక్టర్ అంబిక, సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, ఏరియా ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.



# జగిత్యాల వార్త

# వర్షాలకు మొలకెత్తుతున్న ధాన్యం..నిద్ర మత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం

**జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్**

రాయికల్, ప్రభాతవార్త:





ఆరుగాలం ఎంతో కష్టపడి రైతు పండించిన ధాన్యం చేతికి అందేలోగా అకాల వర్షాలతో ధాన్యం తడిసి ముద్దైందనీ ప్రభుత్వం వెంటనే స్పందించి తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం రాయికల్ మండలం లోని శ్రీ రాంనగర్, సింగర్ రావు పెట్ గ్రామాలలో అకాల వర్షాలతో తడిసిన వరి ధాన్యాన్ని రైతులు , నాయకులతో కలిసి పరిశీలించారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా రైతులకు మద్దతుగా రోడ్డు పై బైఠాయించి నిరసనచేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ ప్రభుత్వం రైతుని రాజుని చేస్తానని రోడ్డు పాలు చేసిందని మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు చేయాలంటూ ఎక్కడికి అక్కడ రైతులు రోడ్డుపై ధర్నాలు చేస్తున్నారని చెప్పారు .కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం అని గత బిఆర్ఎస్ పాలనలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయడమే కాకుండా తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసిన ఘనత కేసీఆర్ ది అని అన్నారు. కార్యక్రమంలో బి ఆర్ యస్ పార్టీ మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి చాంద్‌పాషా, నాయకులు రాజేశ్వర్‌రెడ్డి ,జలపతి రెడ్డి, గంగరెడ్డి ,రాజమౌళి, చంద్రయ్య, శ్రీను ,రవి ,మల్లారెడ్డి, నరేష్, లక్ష్మణ్, లింగం మహిళలు , రైతులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ,ప్రభాతవార్త:





జగిత్యాల మండలం రూరల్ చల్గల్ వ్యవసాయ మార్కెట్ లో కోనాపూర్ తిప్పన్నపేట గ్రామంలో తడిసిన ధాన్యాన్ని జగిత్యాల ఎంఎల్ఏ డాక్టర్ సంజయ్ కుమార్ పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ అదనపు కలెక్టర్లతో సంబంధిత అధికారులతో మాట్లాడితడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయటానికి అన్నీ చర్యలు తీసుకున్నట్లు చెప్పారు . రైతులు ఎవరూ అధైర్యపడవద్దని ఆయన రైతులకు హామీ ఇచ్చారు . ఇప్పటివరకు రికార్డ్ స్థాయిలో 60లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయటం జరిగిందన్నారు. హమాలీల కొరత తో వడ్ల కొనుగోలు లో కొంత ఆలస్యం అయినట్లు ఆయన పేర్కొన్నారు. నైరుతి రుతు పవనాలు ముందుగా రావడం వల్ల కూడా నష్టం వాటిల్లిందన్నారు. ప్రకృతి వైపరీత్యం ను ఎవరు ఆపలేమని నష్టపోయిన రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు. ఇప్పటివరకు చల్గల్ లో 1444 క్వింటాళ్ల సన్న వడ్ల ను కొనుగోలు చేయడం జరిగిందని అకాల వర్షాలు ఉన్న నేపథ్యం లో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు . ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమం లో తహశీల్దార్ శ్రీనివాస్ ,పాక్స్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి ,మల్లారెడ్డి ,మాజీ ఏఎంసి చైర్మన్‌లు దామోదర్ రావు, నక్కల రవీందర్‌రెడ్డి, పెండెంరాములు, బాల ముకుందం ,కోల శ్రీనివాస్ ,శేఖర్ గౌడ్, గంగారెడ్డి ,పురిపాటి రాజిరెడ్డి ,బోనగిరినారాయణ, సీఈఓ వేణు, మల్లేష్ , కొప్పుమహేష్, వెంకటేష్ ,అధికారులు రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్ ,ప్రభాతవార్త:




జగిత్యాల మండలం రూరల్ లోని తిప్పన్నపేట్ పలు గ్రామాలలో తూకం జరిగిన ధాన్యం సంచులు నిలువ ఉండడంతో విషయం తెలుసుకున్న జీవన్ రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు అకాల వర్షాలతో వాహనాల ఇబ్బంది కాని తూకం సమస్య ఏర్పడడంతో వెంటనే కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడి వాహనాల సమస్యని పరిష్కరించి అకాల వర్షం ఉంది కాబట్టి వెను వెంటనే ధాన్యం తూకం వేసి లోడ్ చేయాలని సెంటర్ సిబ్బందికి సూచించారు గత సంవత్సరం ఈ సమయానికి 3,50,000 మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణ కాగా ఈ సంవత్సరం 4,00000 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగింది అని తెలిపారు గతంలో కన్న మెరుగు ఉంది అని అన్నారు వడ్లు పట్టడం కటింగ్ లాంటి కోతలు లేవు అని గతంలో 5 కిలోల వరకు కోతలు పెట్టారు అని అన్నారు రైతులు ఎవరు అధైర్య పడవద్దని ప్రభుత్వం తడిసిన ధాన్యం ప్రతి గింజ కొనుగోలు చేస్తుంది ఇప్పటికే సంబంధిత జిల్లా కలెక్టరేట్ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలుఇవ్వడం పైన హర్షం వ్యక్తం చేశారు ఎక్కడ సమస్య ఉన్న ఆ సమస్యను పరిష్కరించపడేలా చూస్తానని మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి రైతులకు భరోసా ఇచ్చారు.

# నిరుపేదల పెన్నిధి సీఎం సహాయ నిధి

## -మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ

తంగళ్ళపల్లి ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలంలోని అంకుశాపూర్, నర్సింహులపల్లె, తాడూరు గ్రామాల్లో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నేతలు అందజేశారు. ఈ సందర్భంగా టోనీ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా పాలన ధ్యేయమని వెల్లడించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ఆర్థిక సమస్యలను అధిగమించి సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతిఒక్క సంక్షేమ పథకాన్ని ప్రజలకు చేరే వేసే ఉద్దేశ్యంతో పార్టీ నాయకత్వం పనిచేస్తుందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు నుండి నిన్నటి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు వరకు ఆరు గ్యారంటీలను అమలు చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ప్రతిఒక్కరు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్లు తిరుపతి రెడ్డి, అరపల్లి బాలు, నేరెళ్ల ప్యాక్స్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు మల్లేశం యాదవ్, కాంగ్రెస్ నేత జనార్దన్ రెడ్డి, శ్రీరామ్ గౌడ్, రంగు శ్రీను, లక్ష్మణ్ ,సర్వయ్య, అంజయ్య వెంకటరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# వరి ధాన్యం కొనుగోలు చేయాలంటూ రోడ్డుపై బైఠాయించిన రైతులు

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ తిప్పన్నపేటలో గురువారం రాత్రి కురిసిన వర్షానికి ఐకెపి కొనుగోలు కేంద్రంలో ఆరబెట్టి నిల్వ చేసిన వరి ధాన్యం నీట మునిగింది. కొనుగోలులో జాప్యం వల్లే వరి పంట నీట మునిగిందని జాతీయ రహదారి పై రైతులు ధర్నాకు దిగారు. అకాల వర్షానికి మొలకెత్తిన ధాన్యంతో రైతులు నిరసన తెలపడంతో రోడ్డుపై వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది .సమాచారం అందుకున్న జగిత్యాల అదనపు కలెక్టర్ బిఎస్ లత ధర్నా చేస్తున్న రైతులతో మాట్లాడి త్వరగా కొనుగోళ్ల పూర్తిచేస్తామని రైతులకు ఆమె హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు.

# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజ

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో ఏనిమిదవ శుక్రవారం ఏకాదశి న అమ్మవారికి కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం, మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. అనంతరం కుంకుమ పూజ లక్కీ డిప్ ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి ప్రసాదంగా మాతలకు సమర్పించబడతాయని మాతలు అందరు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించగలరని కోరారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ల రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రెటరి వొద్నాల శ్రీనివాస్, ధర్మ కర్త భారతాల రాజసాగర్, అర్చకుల, చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు వడ్లగట్ల స్వాతి, భారతాల గీత, లత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు

నెల్లికుదురు, మే 23, ప్రభాత వార్త:



మండల కేంద్రంలో గల విత్తనాలు షాపు లను మండల వ్యవసాయ శాఖ మరియు పోలీసు శాఖ ఆధ్వర్యంలో తనిఖీ చేయ డం జరిగింది ఈ తనిఖీ లో పత్తి విత్తనాలు మరియు సీడ్ స్టాక్ రిజిస్టర్లు, బిల్లు బుక్స్ లను స్టాక్ సంబంధించిన పిసిలను ఇన్వాయిస్‌లను వెరిఫై చేయడం జరిగింది ఈ తనిఖీలో మండల వ్యవసాయ అధికారి యాస్మిన్, ఎస్ఐ రమేష్ పాల్గొనడం జరిగింది .

# తడిసిన ధాన్యం కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

మెట్ పల్లి,ప్రభాతవార్త:

అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కృష్ణారావు శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ రైతుల సంక్షేమమే లక్ష ్యంగా పని చేస్తుందని, రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తుందని,ఈవిషయంలో రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. ఈకార్యక్రమంలో మెట్‌పల్లి మండల,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిపిరెడ్డి అంజిరెడ్డి,జెట్టి లింగం,కిసాన్ సెల్ అధ్యక్షుడు పిడుగు తిరుపతి రెడ్డి,కొంతం రాజాం,పెరుమాండ్ల సత్యనారా యణ,భూస రాజేశ్వర్,మాజీ సర్పంచ్ గడ్డం లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

## నవ మనుగడకు మొక్కలే జీవనాధారం

### మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



ప్రస్తుత పరిస్థితుల్లో మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం అని,కాలుష్యం నుండి రక్షణకు మొక్కలు ఎంతగానో ఉపయోగపడుతాయని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు.కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అమృత్ 2,0 కార్యక్రమంలో భాగంగా ఉమెన్స్ ఫర్ ట్రీస్ కార్యక్రమాన్ని పట్టణంలో చెరువు వద్ద శుక్రవారం నిర్వహించారు.ఈసందర్భంగామున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ..పట్టణంలో,చెరువు కట్టలపై,చెరువు కింద విరివిగా మొక్కలు నాటాలని,వాటి సంరక్షణ బాధ్యత మహిళా సంఘాల సభ్యులు తీసుకోవాలన్నారు.రానున్న వర్షాకాలంలో మొక్కలను నాటి,పట్టణం పచ్చ దనంతో విరజిల్లేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరం తీసుకుం దామన్నారు.ఈకార్యక్రమంలో డి ఈ నాగేశ్వరరావు,ఆర్వో మీర్జా అజ్మతుల్లా బేగ్,సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,ఆర్.ఐ అక్షయ్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణువర్ధన్ రెడ్డి,టీఎంసీ సోమిడి శివ,ముజీబ్,తదితరులు పాల్గొన్నారు.

## నేటి తిరంగా ర్యాలీని విజయవంతం చేయాలి

మెట్‌పల్లి టౌన్ ప్రభాతవార్త:

ఆపరేషన్ సింధూర్ విజయాన్ని పురస్కరించుకుని త్రివిధ దళాల సేవలకు కృతజ్ఞతగా, అలాగే భారతదేశ ఐక్యత, దేశభక్తి మరియు సమైక్యతను ప్రజలకు చాటిచెప్పే ఉద్దేశంతో సిటిజెన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో మే 24వ తేదీ శనివారంరోజున ఉదయం 10..30 గంటలకు మెట్పల్లి పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ వరకు ఘనంగా తిరంగా యాత్ర నిర్వహించబడుతుందని బీజేపీ నాయకులూ పామ్ పట్టి ఆనంద్ తెలిపారుఈ యాత్రలో మన త్రివిధ దళాల ధైర్య సాహసాలను స్మరిస్తూ, దేశానికి మనమిస్తున్న మద్దతును తెలిపేలా కుల మత వర్గ భేదం లేకుండా ప్రతి ఒక్కరూ మూడు రంగుల జెండా చేతబూని పెద్ద ఎత్తున పాల్గొని యాత్రను విజయవంతం చేయగలరని అన్నారుపార్టీలకు అతీతంగా ప్రతియొక్కనాయకులూ భారతీయుడు ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా కోరారు పార్టీలకు అతీతంగా హిందువుల ఐక్యత చాటుదామని ఇలాంటి కార్యక్రమంలో మనందరం పాలుపంచుకుని మన వంతుగా కార్యక్రమం విజయవంతం చేయలని అన్నారు.

## అంగన్వాడీల ఖాళీలను భర్తీ చేయాలని సిడిపిఓకు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



పట్టణంలో ఖాళీగా ఉన్నటువంటి అంగన్వాడి కేంద్రాలలో టీచర్ల,ఆయల కొరత తీర్చే విధంగా నియామకాలు చేపట్టాలని సిడిపిఓ కు వినతిపత్రం అందజేసిన పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లక్ష ్మణ్ సిబ్బంది నియామక చేపట్టి 8,10,17, 20,21,వార్డులో అంగన్వాడి కేంద్రాలు ఏర్పాటు చేయాలని సి డి పి ఓ కు వినతి పత్రంలో సూచించారు పట్టణంలో ఉన్నటువంటి అంగన్వాడీలలో సమస్యలపై చర్చించడం జరిగిందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మెట్పల్లి యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జెట్టి లక్ష ్మణ్. మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పుల్లూరు వెంకటేష్. ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు పోల్కం శివ, యువజన నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఆర్యవైశ్య సంఘము ఆధ్వర్యంలో సన్మానం

మెట్‌పల్లి టౌన్ ప్రభాత వార్త:



నూతనంగా ఎన్నికై జాతీయ వైద్య విధాన రాజ్యాంగ సవరణ ఆమోద కమిటీ మెంబర్ గా ఎన్నికై డాక్టర్ గంగసాగర్ ను శుక్రవారం ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యం లో అధ్యక్షులు మైలారపు రాంబాబు ఘనంగా సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మెట్ పల్లి పట్టణం నుండి ఎన్నికై నందుకు గర్వంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమం లోకార్యదర్శి ఎల్మి రవికుమార్ కోశాధికారి దొంతు లక్షీ ్మనారాయణ సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్ వాసవి దేవాలయం అధ్యక్షులు చాడ సురేష్ వాసవి గార్డెన్ అధ్యక్షుడు కోట కిరణ్ కుమార్ విద్యా కమిటీ అధ్యక్షులు పడిగెల శ్రీనివాస్ వాసవి సేవాదళ్ అధ్యక్షులు దొంతుల సంతోష్ సాంస్కృతిక కమిటీ అధ్య క్షులు చింత లవ కుమార్ వాసవి దేవాలయం కార్యదర్శి చిటిమెళ్ళి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వెంపల్లిలో ఘనంగా గంగమ్మ బోనాలు

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలంలోని వేంపల్లి లో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గంగమ్మ తల్లి కి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం అధ్యక్షుడు రోడ్డు రాజు మాట్లాడుతూ ప్రతి యేడు గంగమ్మా తల్లికి బోనాలు సమర్పించడం ఆనవాయితని అన్నారు. మహిళలు మంగళహారతులతో తరలిరాగా, గంగపుత్రుల సంప్రదాయ వృత్తి కి సంబంధించిన గొల్లెం విన్యాసాలతో ఊరేగింపు గా గంగమ్మ ఆలయానికి తరలివెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. పాడి పంటలు సమృద్ధిగా కలగాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం సభ్యులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి జాతర ఉత్సవాల్లో పాల్గొన్న జువ్వాడి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని చింతలపేట గ్రామంలో శ్రీ లక్షి ్మ వెంకటేశ్వరస్వామి జాతర ఉత్సవాల్లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో వర్షాలు సమృద్ధిగా కురియాలని,పంటలు పుష్కలంగా పండాలని పేర్కొన్నారు.అలాగే పెద్దాపూర్ గ్రామంలో మల్లన్న స్వామిని కృష్ణారావు దర్శించుకుని,పూజలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మహిపాల్ యాదవ్,గోపిడి పెద్ద అంజిరెడ్డి,మారుశ్రీనివాస్ రెడ్డి,ఎర్ర మారుతి,అనంతరెడ్డి,ప్రభాకర్ రెడ్డి, వి డి సి సభ్యులు,కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్టిఎల్ పరిధి గుర్తింపు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

మండలంలోని ఆత్మ కూర్ గ్రామంలో బొ మ్మెన కుంటకు చెందిన భూమి ఎఫ్‌టిఎల్ సరిహ ద్దులను ఇరిగే షన్ అధికారులు గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బండ శ్రీని వాస్, గంగపుత్ర సంఘ సభ్యులతో కలిసి శుక్రవారం గుర్తించారు.బొమ్మెన కుంట శిఖం భూమి 9 ఎకరాల 7 గుంటలు ఉండగా..ఇందులో 6 ఎకరాలు అక్రమ పట్టాలతో పలువురు కబ్జా చేసినట్లు గ్రామస్తులు తెలిపారు.కబ్జాకు గురైన బొమ్మెన కుంట భూమికి హద్దులు నిర్ణయించినట్లు,త్వరలోనే కందకం తవ్విస్తామని గ్రామస్తులు తెలిపారు.



## ప్రభుత్వం రాములు కుటుంబాన్ని ఆదుకోవాలి

కొనరావుపేట, ప్రభాతవార్త:

అటవీ శాఖలో వచారుగా గత 30 సంవత్సరాల నుంచి పని చేస్తూ అనారోగ్యంతో మరణించిన కొనరావుపేట మరిమడ్ల గ్రామానికి చెందిన మెరుగు రాములు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని లైవ్ నాయకులు నరేష్ నాయక్ అన్నారు. రాములు మృతితో కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయిందని, రాములుకు భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారని, చిన్న కూతురు వికలాంగురాలని, కడు పేదరికంలో ఉన్న ఈ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. వారి కుటుంబ స్థితిని చూసి మిత్రుల సహాయంతో 50 కిలోల బియ్యం, వంట సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి దిలీప్ కుమార్, రమేష్ నాయక్, రాజు నాయక్, గోపాల్ నాయక్, కరుణాకర్, నారాయణ, సత్తయ్య, భూమరాజు తదితరులున్నారు.



# వచ్చే దసరా దీపావళి పండుగలు నూతన గృహంలో చేసుకోవాలి

గంభీరావుపేట, (ప్రభాతవార్త):

ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను లబ్ధిదారులు 30 రోజులు లోగా ప్రారంభించి వచ్చే దసరా దీపావళి పండుగలు నూతన గృహములలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షి ంచారు. శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని దత్త సాయి ఫంక్షన్ హాల్ లో రెండో విడత 507 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు జిల్లా నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గంభీరావుపేట మండలంలో రెండో విడత కింద 507 లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్దిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని, 400 చదరపు అడుగుల నుంచి, 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం జరిగితే, 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయలు, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ వెల్లడించారు.పైరవీలు అవసరం లేదు:ప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే స్వయంగా ఫోన్ చేయవలసిందిగా స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని , నిర్మాణానికి అవసరమైన ఇసుక మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని



తెలిపారు. మండలంలో ఉన్న గ్రామాలకు ఇసుక రీచ్ లను అలాట్ చేశామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పంచాయతీ కార్యదర్శి నుండి తాసిల్దార్ కు సమాచారం అందిస్తే వారే ఉచితంగా ఇసుక సరఫరా చేస్తారని వెల్లడించారు. ఇంకా ఎవరైనా అర్హులు మిగిలిపోతే వారికి కూడా విడుదల ఎంపిక చేస్తామని పేర్కొన్నారు.30 రోజుల లోగా నిర్మాణ పనులను లబ్దిదారులు ప్రారంభించాలని లేని పక్షంలో మంజూరు చేసిన ఇండ్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందిస్తామని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకుంటూ సొంత స్థలంలో మంచి ఇండ్లు నిర్మించుకొని ప్రజల సంతోషంగా ఉండాలని ఆకాంక్షి ంచారు.కార్యక్రమంలో పిడి హౌసింగ్ శంకర్, మండల ప్రత్యేక అధికారి హన్మంతు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ, ఎంపీడీవో రాజేందర్, తహసిల్దార్ మారుతి రెడ్డి, ఎంపీ ఓ రాజేశ్వర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎండి హమీద్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ అధికార ప్రతినిధి పర్స హనుమాన్లు, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి లతోపాటు పలు గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు సంబంధిత శాఖ అధికారులు వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## వృద్ధురాలికి ప్రాణం పోసిన మహిళా హోమ్ గార్డ్

ఇల్లంతకుంట,(ప్రభాతవార్త



చావు బతుకుల్లో ఉన్న ఓ వృద్ధురాలిని కాపాడి మానవత్వం చాటుకుంది పోలీస్ శాఖలో పని చేస్తున్న మహిళా హోమ్ గార్డ్ కేసరి స్వరూప. మండలములోని గాలిపెల్లి గ్రామానికి చెందిన స్వరూప వేములవాడ గ్రామీణ పోలీస్ స్టేషన్ లో హోమ్ గార్డ్ గా విధులు నిర్వహిస్తుంది.అధికారుల ఆదేశాల ప్రకారం రెండు రోజుల క్రితం కొండగట్టులో విధులు నిర్వహించడానికి వెళ్ళింది. ఆంజనేయ స్వామి వారి మాల ధరించిన కరీంనగర్ జిల్లా కాట్నపెల్లి గ్రామానికి చెందిన బండారి శంకరమ్మ శుక్రవారం దైవ దర్శనానికి కొండగట్టు వెళ్ళింది. వయసు మీద పడటమే కాకుండా స్వామి మాలలో ఉన్న బాధితురాలు ఉదయం గుట్టపై టిఫిన్ చేస్తున్న సమయములో ఒక్క సారి కుప్ప కూలింది. తోటి వారు అయ్యో అంటున్నారే తప్ప ఎవరు పట్టించుకునే పరిస్థితి కనబడలేదు.దగ్గరలో ఉన్న స్వామి దర్శన క్యూ లైను వద్ద విధులు నిర్వహిస్తున్న మహిళా హోమ్ గార్డ్ స్వరూప చావు బతుకుల్లో ఉన్న వృద్దురాలిని భుజం పై వేసుకొని చికిత్స నిమిత్తం గుట్ట కిందికి తీసుకు వచ్చి అంబులెన్సు లో చికిత్స నిమిత్తం తరలించింది. చికిత్స పొందుతున్న వృద్దురాలు ప్రాణాపాయము నుండి బయట పడ్డట్లు సంబందికులు తెలిపారు. మహిళా ప్రాణాలను కాపాడిన హోమ్ గార్డ్ స్వరూపను దైవ దర్శనానికి వచ్చిన భక్తులు, అభినందించారు.

## గిరిజన బిడ్డ మాలోత్ మోతిరం కు ఎస్సైగా ప్రమోషన్

### శుభాకాంక్షలు తెలిపినబానోత్ రాజు నాయక్,,

వీర్నపల్లి ప్రభాత వార్త: రాజన్న



సిరిసిల్ల జిల్లా మారుమూల వీర్నపల్లి మండలం నుండి ఎన్నో ఒడిదోడుకులు ఎదురుకొని తను చేస్తున్న ఒక్క పోలీస్ అసాధారణ ఉద్యోగన్ని అంకుటిత దిక్షతో చేసి పై అధికారుల మన్నానాలు పొంది ఏంచేలాంచెలుగా ఎదుగు తూ1989 కానిస్టేబుల్ బ్యాచ్ కు చెందిన మాలోత్ మోతిరం నాయక్ శుక్రవారం రోజు కానిస్టేబుల్ నుండి ఎస్సైగా ప్రమోషన్ పొందిన మండలంలోని ఉమ్మడి వన్పల్లి బంజ తాండకు చెందిన మాలోత్ మోతిరం నాయక్ కు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోత్ రాజు నాయక్ కుటుంబ సభ్యులు బానోత్ విఠల్ నాయక్ కుటుంబ సభ్యులు శాంతి నగర్,బంజతండా ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా బానోత్ రాజు నాయక్ మాట్లాడుతు రాబోయే రోజుల్లో ఇలాంటి ఉద్యోగ ప్రమోషన్లు మరెన్నో పొందుతూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నట్టు తెలిపారు

## రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కు రిజిస్ట్రేషన్


ఇల్లంతకుంట,(ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండల కేంద్రముతో పాటు వల్లంపట్ల, పొత్తూరు,గాలిపల్లి,రేపాక,దాచారం,పెద్ద లింగాపూర్ రైతు వేదికలలో శుక్రవారం రైతు విశిష్ట గుర్తింపు నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సురేష్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రతి రైతుకు 11 అంకెల విశిష్ట గుర్తింపు కార్డు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలైన పీఎం కిసాన్,పంట బీమా వంటి పథకాలు ఈ ఫార్మర్ రిజిస్ట్రీ కి అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు.విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదుకు గానూ రైతులు తమ యొక్క పట్టాదారు పాస్ పుస్తకం,ఆధార్,మొబైల్ నెంబర్ తో వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి నమోదు చేసుకోవాలన్నారు.అనంతరం లబ్ధి దారుని కి వచ్చిన ఒటిపి ధ్రువీకరణ ద్వారా విశిష్ట గుర్తింపు సంఖ్య కేటాయించడం జరుగుతుందని సూచించారు. కావున రైతులు అందరూ ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకొని గుర్తింపు సంఖ్యను పొందాలని అధికారి కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



## ప్రోటోకాల్ ముసుగులో ప్రజలను దోచుకున్నది మీరు

తంగళ్ళపల్లి,(ప్రభాతవార్త




.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని మాట్లాడుతూ మీరు అధికారంలో ఉన్నప్పుడు గుర్తురాని ప్రోటోకాల్ ఇప్పుడు గుర్తొచ్చిందా అని మండిపడ్డారు.ప్రజలే తన ప్రోటోకాల్ గా ప్రజల మధ్యలో ఉంటున్న వ్యక్తి కేకే మహేందర్ రెడ్డి అని అన్నారు.బిఆర్ఎస్ నేతలు అధికారం పోయాక మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఆరోపించారు.తోట అగయ్య, కొండూరి రవీందర్ రావులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.20242025 సం"రానికి 68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొన్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని పేర్కొన్నారు.చివరి గింజ వరకు కొంటామని చెప్పాం,కొని తీరుతాం అని అన్నారు.ఎమ్మెల్యేగా గెలిచాక ఇక్కడే ఉంటానని చెప్పి కేటీఆర్ ఎక్కడకి పోయిండో చెప్పాలి అని డిమాండ్ చేశారు.పదవి లేకున్న ఉన్నా ప్రజల్లో ఉన్న వ్యక్తి కేకే మహేందర్ రెడ్డి అని అన్నారు.ప్రజలను దోచుకున్న మీరు ప్రెస్ మిట్టు పెట్టి మాట్లాడం సిగ్గుచేటు అని విమర్శించారు.ప్రజా ప్రభుత్వంలో నిజమైన లబ్దిదారులకు పథకాలను అందిస్తున్నాం అని అన్నారు.ఇప్పటికైనా కేటీఆర్ గ్రామ,గ్రామాన తిరగమని చెప్పండి,రైతుల దగ్గరికి పోయి బరోసా కల్పించమని చెప్పండి అని అన్నారు.అలా కాకుండా అవాకులు,చెవాకులు పేలితే సహించేది లేదు అని హెచ్చరించారు.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ,వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షులు నేరెళ్ల నరసింగం గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, విద్యార్థి జిల్లా అధ్యక్షులు వెల్పుల సాయిప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు కటకం రాజా శేఖర్,శ్రీకాంత్ గౌడ్,సత్తు శ్రీనివాస్ రెడ్డి,కొత్త రవి గౌడ్,ఇటుకల మహేందర్,బండి పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

ఇల్లంతకుంట,(ప్రభాతవార్త

మండలములోని కొన్ని గ్రామాల్లో వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతు నాగరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ దాదాపుగా ధాన్యం అరబోసి నెలలు గడుస్తున్నా సరైన సమయానికి లారీలు రాక సరైన సదుపాయాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. లారీల కొరత వల్ల మరియు అధికారులు, ప్రజాప్రతినిధుల నిరక్ష ్యం వల్ల కొన్ని గ్రామాల్లో ఉన్న ధాన్యం పూర్తిగా తడిచి పోయిందన్నారు.తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చెయ్యాలని డిమాండ్ చేశారు. అలాగే వర్షాకాలం ప్రారంభం కావస్తున్న సందర్భంగా రైతులకు నాణ్యమైన విత్తనాలు మరియు ఎరువులు అందుబాటులో ఉండే విధంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల పంపిణి

వీర్నపల్లి ప్రభాత వార్త:

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగుబలహీన వర్గాల సొంటి కల నెరవేర్చడానికి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు పరుస్తున్న ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను శుక్రవారం రోజు మండల కేంద్రంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జి కే కే మహేందర్ రెడ్డి,ఏ ఎం సి చైర్మన్ లకావత్ రాములు నాయక్, మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు బొంగు తిరుపతి లతో కలసి అందజేశారు ఇట్టి కార్యక్రమంలో ఏ ఎం సి డైరెక్టర్ చంద్రమోళి, భూక్యా మదన్ లాల్ నాయక్, నక్క శ్రీనివాస్, పర్లపల్లి దేవయ్య,పని నర్సింగం,బాబాయి చెరువు తండా గ్రామశాఖ అధ్యక్షులు భూక్యా సంతోష్ నాయక్,మండల సీనియర్ నాయకులు, లెంకల రాజు, దేశరాజు కుమార్, భూక్యా సంతోష్ నాయక్,శివరామ కృష్ణ,ఎంపిడిఓ వాజీద్, ఇంచార్జి ఎమ్మార్వో ముక్తార్ పాషా,హోసింగ్ అధికారులు అన్ని గ్రామాల లబ్దిదారులు, అన్ని శాఖల మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మహిళా పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన సిపి గౌష్ ఆలం

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

కరీంనగర్ మహిళ పోలీస్ స్టేషన్ ను సిపి గౌష్ ఆలం శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ , పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి, రికార్డులను పరిశీలించి, వాటిని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. బాధితులకు మహిళా పోలీస్ స్టేషన్ లో అందించే సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న కేసులను సమీక్షి ంచి వాటికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కేసుల వివరాలను పరిశీలించిన ఆయన, నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని అన్నారు. బాధితులకు భూమిక ద్వారా అందించే కౌన్సిలింగ్ సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రానున్న లోక్ అదాలత్ లో రాజీపడేందుకు వీలున్న కేసులను గుర్తించి వాటిని పూర్తి స్థాయిలో పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్‌స్పెక్టర్ శ్రీలత తో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# భవిష్యత్ భారతానికి ప్రాథమిక విద్యే పునాది

### కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

కరీంనగర్ పారమిత హెరిటేజ్ స్కూల్ కేంద్రంగా జరుగుతున్న గంగాధర మండల ప్రాథమిక ఉపాధ్యాయుల 5రోజుల వృత్యంతర శిక్షణలో నాలుగవ రోజు కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఉపాధ్యా యులు అందరూ శిక్షణలో నేర్చుకున్న అంశాలన్నింటిని పాఠశాలలలో అనుసరిం చాలన్నారు. దీంతో నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధి జరిగిందనే విషయాన్ని తల్లిదండ్రులకు చేరవేయాలని సూచించారు. "ప్రాథమిక విద్య దేశ భవిష్యత్తుకు పునాది" ఈ గురుతర బాధ్యతను గుర్తించి ఉపాధ్యాయులందరూ అంకిత భావం పనిచేయాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో జిల్లా ప్రాథమిక పాఠశాలల్లో వినూత్నమైన మార్పులకు శ్రీకారం చుట్టాలని దానికి ఉపాధ్యాయులు అందరూ సహకరించాలని కోరారు. అదేవిధంగా ప్రాథమిక స్థాయి శిక్షణా మాడ్యూల్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ కర్ర అశోక్ రెడ్డి, కోర్స్ డైరెక్టర్ ఎంఈఓ గంగాధర ఏనుగు ప్రభాకర్ రావు, పారమిత హెరిటేజ్ డైరెక్టర్ హనుమంతరావు, జిల్లా పరిశీలకుడు జె.వి శ్రీనివాస్, సంపత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## తొలి రోజు ప్రశాంతంగా యువ వికాసం ఇంటర్వ్యూలు

### నేడు మరో పదకొండు గ్రామాలకు ఇంటర్వ్యూ లు

### ఎంపీడీఓ మధుసూదన్

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

చిగురుమామిడి మండలం లో శనివారం రోజున రాజీవ్ యువ వికాసం పథకానికి సంబందించి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరు గాగిరెడ్డిపల్లి, గునుగులపల్లి, కొండాపూర్, లంబాడిపల్లి, ముది మాణిక్యం, ముల్కనూర్, ఓగులాపూర్‌పీచుపల్లి, రామంసీతారాంపూర్‌ఉల్లంపల్లి గ్రామాలకు చెందిన అర్జీదారులు ఉదయం పది గంటలకు చిగురుమామిడి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సంబంధిత పత్రములతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఎంపీడీఓ బాసం మధుసూదన్ కోరుతున్నారు. ముఖ్యముగా అగ్రికల్చర్ సంబంధ పథకాలకు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులు భూమి పాస్ బుక్ లు వెంట తప్పనిసరిగా తీసుకొని రావాలని కోరుతున్నారు. వీటితో బాటు ఆధార్, కులం, ఆదాయం సర్టిఫికెట్, రేషన్ కార్డు కూడా తీసుకొని సకాలంలో హాజరు కావాలని ఎంపీడీఓ మధు సూదన్ కోరుతున్నారు.

## ఎరువుల దుకాణదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు-- పి.ఎస్ఐ

**వీణవంక, ప్రభాత వార్త:**

ఎరువుల వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలుంటాయని ప్రొబేషనరీ ఎస్ఐ సాయికృష్ణ అన్నారు. శుక్రవారం వీణవంక పోలీస్ స్టేషన్ లో జమ్మికుంట రూరల్ సిఐ కొరె కిషోర్ ఆదేశానుసారం వ్యాపారులు, వ్యవసాయాధికారి గణేష్ తో ఎస్ఐ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన వ్యాపారులు నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అమ్మకూడదని, గుర్తు తెలియని వ్యక్తులకు పురుగుల మందులు విక్రయించరాదని, పురుగుల మందులు విక్రయిస్తే వినియోగదారుని ఆధార్, పట్టా పుస్తకం సెల్ నెంబర్‌ను రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. అంతే కాకుండా విత్తనాలు కొనే ముందు లాట్ నెంబర్, పిసిసి నెంబర్ ను రశీదు లో నమోదు చేయాలనీ పిలుపునిచ్చారు.



## కరాటే లో మెరిట్ సాధించిన విద్యార్థులకు సన్మానం

**హుజురాబాద్, తెలంగాణ కేసరి:**

గ్లోబల్ షాటోకాన్ కరాటే డు అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన బెల్ట్ మెరిట్ టెస్టులో ప్రతిభ కనబరిచిన కరాటే విద్యార్థులకు సన్మానం జరిగింది. ఈ సందర్భంగా హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్ మాట్లాడుతూ... కరాటేతో పిల్లలకు శారీరక దృఢత్వం లభిస్తుందన్నారు. పిల్లలకు మంచి విద్యను అందిస్తున్న కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ అభినందనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో టాప్ర జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, కరాటే మాస్టర్ బ్లాక్ బెల్ట్ ఎస్కే జలీల్, మాజీ సర్పంచ్ కొండా గణేష్, అంబేడ్కర్ జయంతి ఉత్సవ కమిటి మాజీ అధ్యక్షులు ఖలీద్ హుస్సేన్, ప్రిన్సిపాల్ పెండ్యాల రాజిరెడ్డి, కరాటే అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అంబాల ప్రభాకర్, రాజ్ కుమార్, టి. గోపాల్, కరాటే మాస్టర్లు ఎస్కే జానీ, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



## సామర్థ్యాల సాధన కోసం వృత్యంతర శిక్షణలు అత్యంతావశ్యకం

### జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:**

రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులకు జరుగుతున్న వృత్యంతర శిక్షణలో భాగంగా కరీంనగర్ జిల్లాలోని ఆల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్ కొత్తపల్లిలో స్కూల్ అసిస్టెంట్ లకు జరుగుతున్న శిక్షణ కేంద్రాన్ని జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులతో మాట్లాడుతూ వృత్యంతర శిక్షణను ప్రతి ఉపాధ్యాయుడు పొందాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే నైపుణ్యాలను మెరుగుదల పరుచుకొని అభ్యసన ఫలితాలను సామర్థ్యాలకనుగుణంగా అభ్యసన ఫలితాలను పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణను ఉపాధ్యాయులందరూ సద్వినియోగపరచుకోవాలని సూచించారు. అంతేకాకుండా వృత్తిని బద్ధత, అంకితభావంతో పనిచేసినట్లయితే సమాజం ఉపాధ్యాయ లోకాన్ని ఎల్లకాలం గుర్తించుకుంటుందన్నారు. అంకితభావంతో ఉపాధ్యా యులు కృషి చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. తరగతిలో కనీసం ఒక సబ్జెక్టు లోనైనా విద్యార్థినీ మంచి నైపుణ్యత కలిగిన విద్యార్థిగా తీర్చిదిద్దినట్లయితే అది ఉపాధ్యాయుడి విజయంగా చెప్పుకోవచ్చని అన్నారు. ఈ శిక్షణలో జిల్లాలోని అన్ని సబ్జెక్టుల స్కూల్ అసిస్టెంట్లు 861 మంది పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అమ్మ మాట కార్యక్రమం

**శంకరపట్నం. ప్రభాతవార్త:**

శంకరపట్నం మండలంలోని మెట్ పల్లి గ్రామంలో శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి అంగన్వాడి సూపర్వైజర్ పద్మ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి మూడు సంవత్సరాల పిల్లల్ని అంగన్వాడి పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. లబ్ధిదారు లందరికీ మెనూ ప్రకారం ప్రతి రోజూ ఇక్కడ ఆహార పదార్థాలు అందిస్తారు. పిల్లలకు అక్షరాభ్యాసంతో పాటు ఆటపాటలతో వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు గ్రామ ప్రజలు తల్లులు పిల్లలు పాల్గొనడం జరిగింది ఆమె తెలిపారు

## హిందూ ఏక్తా యాత్ర విజయవంతమైంది

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్ లో జరిగిన హిందూ ఏక్తా యాత్ర విజయవంతం అయిందని మాజీ మేయర్ సునీల్ రావు అన్నారు.. శుక్రవారం కరీంనగర్ లో సునీల్ రావు ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడారు.. కరీంనగర్ లో కాషాయ దళాన్ని చూసిన తర్వాత కొంత మంది జీర్ణించుకోలేక పోతున్నారు, కాషాయ దళాన్ని చూసి అసూయ చెందుతున్నారని తెలిపారు. హిందువులు అంతా ఐక్యం కావాడం చూసి కొంత మంది జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. బండి సంజయ్ సంభాషణ హిందు సమాజంలో కొత్త ఉత్సాహాన్ని నింపిందన్నారు. హిందువులు కలిసి ఐక్యంగా ఉండి దేశం కోసం, దర్మం కోసం ఏం చేయాలనే విషయాలను బండి సంజయ్ చాలా గొప్పగా వివరించారన్నారు. కల్వకుంట్ల కవిత లెటర్ రాస్తే, కరీంనగర్ లో ఒక మంత్రి బీజేపి బీఆర్ఎస్ కలిసిందని వ్యాక్యలు చేశారన్నారు. అలా వాఖ్యలు చేసిన మంత్రికి ఏమైనా అవగాహన ఉందా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీలో అంతర్గతంగా జరుగుతున్న విషయానికి బీజేపీ కి ఏమైనా సంబంధం ఉందా? బీఆర్ఎస్ నాయకులు ఆ లేఖ పట్ల స్పష్టంగా తెలియజేయాల్సిన బాధ్యత వారికే ఉందన్నారు గతంలో పొత్తులు పెట్టుకున్న చరిత్ర బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలదే అన్నారు. భారతీయ జనతా పార్టీ మాజీ కార్పోరేట్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# యశోదలో మూత్రపిండాల గాయానికి అధునాతన చికిత్స

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

మూత్రపిండ గాయం తీవ్రమైన ముప్పును కలిగిస్తుందనియశోద హాస్పిటల్స్ సోమాజిగూడ,కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డా.అరుణ్ కుమార్ పొన్న తెలిపారు.శుక్రవారం కరీంనగర్ యశోద హాస్పిటల్ బ్రాంచ్ లో ప్రెస్ మీట్ నిర్వహించి మహిళా పేషెంట్ కి అందించిన అధునాతన చికిత్స వివరాలు డాక్టర్ అరుణ్ కుమార్ వెల్లడించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో రోగ నిర్ధారణ చికిత్స జీవితాలను,మూత్రపిండాలను రక్షిస్తుందన్నారు..ఎన్ఎస్ఏఐడి ఇంజెక్షన్ (సాధారణంగా ఉపయోగించే నొప్పి నివారిణి) తీసుకున్న రెండు రోజుల తర్వాత రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన రాధ (40) అనే పేషెంట్ బలహీనత,వాంతులతో యశోద హాస్పిటల్ కు వచ్చిందన్నారు. సాధారణ పరీక్షల్లో ఆమె సీరమ్ క్రియేటినిన్ ఆరు ఏంజీ/ డిఎల్ ఉన్నట్లు కనుగొనబడిందన్నారు.మూత్రపిండాలు పనిచేయక పోవటానికి సంకేతం ఇదన్నారు.. పెద్ద లక్షణాలు లేనప్పటికీ,తరువాతి రెండు రోజుల్లో, ఆమె క్రియేటినిన్ పది ఏంజీ/డిఎల్ కి మరింత దిగజారి ందన్నారు.రాబోయే రోజుల్లో మూత్రపిండాల వైఫల్యం ఆందోళనలను పెంచుతుందన్నారు. అయినప్పటికీ,డయాలసిస్కు వెళ్లకుండా,మేము ఖచ్చితమైన రోగ నిర్ధారణపై దృష్టి పెట్టామన్నారు.ఒక కిడ్నీ బయాప్సీ తక్షణమే నిర్వహించడంతో చికిత్స వైపు మార్గనిర్దేశం దొరికింద న్నారు.ఎన్ఎస్ఏఐడి ఇంజెక్షన్కు ఆమెకు అలెర్జీ ప్రతిచర్య ఉన్నట్లు నిర్ధారణ అయిందన్నారు.సరైన చికిత్సతో డయాలసిస్ అవసరం లేకుండానే ఆమె మూత్రపిండాల పనితీరు పూర్తిగా కోలుకుందన్నారు.ఆ పేషెంట్ సాధారణ జీవితానికి తిరిగి వచ్చిందన్నారు.మూత్రపిండాల సమస్యనుముందస్తుగా గుర్తించడం చాలా కీలకమన్నారు. కిడ్నీ గాయం నిశ్శబ్దంగా ఉంటుందన్నారు. వాంతులు లేదా బలహీనత వంటి లక్షణాలు తేలికపాటివిగా అనిపించవచ్చు కానీ తీవ్రమైన నష్టానికి దారితీస్తాయనీ వివరించారు.పెయిన్ కిల్లర్లు, ముఖ్యంగా ఎన్ఎస్ఏఐడి,మూత్రపిండాలకు ప్రమాదకరంగా ఉంటా యన్నారు. ప్రత్యేకించి సరైన మార్గదర్శకత్వం లేకుండా తీసుకుంటె అనారోగ్యాల బారినపడాల్సి వస్తుందన్నారు.క్రియేటినిన్ ఒక సంఖ్య మాత్రమే,అధిక క్రియాటినిన్ ఉన్న రోగులందరికీ డయాలసిస్ అవసరం లేదు,కారణాన్ని అర్థం చేసుకోవడం కీలకమని తెలిపారు.కిడ్నీ బయాప్సీ, అవసరమైనప్పుడు, రోగనిర్ధారణకు ఒక శక్తివంతమైన సాధన మన్నారు.అనవసరమైన చికిత్సలను నిరోధించవచ్చున్నారు.సకాలంలో నెఫ్రాలజీ రిఫరల్ కారణంగా పేషెంట్ జీవితం,మూత్రపిండాలు రక్షి ంచబడ్డాయన్నారు.ప్రజలు, సాధారణ వైద్యులు ముందస్తు సంకేతాల నుండి అప్రమత్తంగా ఉండాలని కోరారు. సాధారణ నొప్పి నివారణ మందు లను ఉపయోగించకుండా ఉండాలని, కిడ్నీ సమస్యలు అనుమాని ంచినట్లయితే నిపుణులను సంప్రదించి సలహాలు,సూచనలు త్వరగా తీసుకోవాలని సూచించారు.ప్రెస్ మీట్ లో యశోద హాస్పిటల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు..



# లోక్ సత్తా శ్రీనివాస్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి పొన్నం

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

కరీంనగర్ ఫిలిం సొసైటీలో సామాజిక ఉద్యమకారుడు,గొప్ప మానవతావాది,లోక్ సత్తా ఉద్యమ నాయకుడు నరేడ్ల శ్రీనివాస్ విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూనరేడ్ల శ్రీనివాస్ సామాజిక ఉద్యమకారుడు ,లోక్ సత్తా ఉద్యమ నాయకుడు , వినియోగదారుల పక్షాన పోరాడారన్నారు. మాజీ మంత్రి చొక్కారావు దగ్గర అనేక అంశాల పై చర్చించే వాళ్ళమని గుర్తు చేసుకున్నారు.1987లో ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజీ అధ్యక్షుడు అయినా తరువాత చొక్కారావుతో,సత్యనారాయణ రావుతో సన్నిహితం ఏర్పడిందన్నారు.శ్రీనివాస్,నేను మహారాష్ట్ర రాలేగావ్ సిద్ధి వెళ్ళి అక్కడ నీటి వినియోగాన్ని పరిశీలించామని చెప్పారు.వినియోగదారుల పక్షాన , సమాచార హక్కు దారుడిగా పోరాడారు,ఫిలిం సొసైటీ లో కీలక సభ్యుడిగా ఉన్నారని తెలిపారు.2004 లో నేను ఎమ్మెల్యే గా పోటీ చేసినప్పుడు యూనియన్ బ్యాంక్ కి వెళ్తే ల్యాండ్ పేపర్స్ పెట్టినప్పుడు ఎంతో సహాయం శ్రీనివాస్ చేశారనీ తెలిపారు.తన వృత్తి బ్యాంక్ ఉద్యోగం అయినప్పటికీ కూడా అనేక మందికి సహాయం చేశారన్నారు. బ్యాంకులో స్కీమ్స్,లోన్స్ ఇప్పించారనీ వివరించారు.నీతి నిజాయితీ ,పారదర్శకంగా ఉండాలనే అనేక మంచి విషయాలు ఆయన దగ్గరి నుండి నేర్చుకున్నామని అన్నారు.చొక్కా రావును ఎలా మర్చిపోలేమో శ్రీనివాస్ నీ కూడా మర్చిపోలేమన్నారు.జిల్లా అభివృద్ధికి పని చేస్తాం, ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామన్నారు.చొక్కారావు దగ్గర నేర్చుకున్న మంచి పని ప్రజలకు ఉపయోగపడేలా చేస్తామని తెలిపారు.ఫిలిం సొసైటీ కి మంచి స్థలం సేకరించండి,స్థల సేకరణకు కలెక్టర్ సానుకూలంగా ఉన్నారనీ మంత్రి తెలిపారు.నిధులు ఇప్పించే బాధ్యత నాది, ఈ జిల్లాకు పైడి జయరాజ్ లాంటి వారితో ఎంతో చరిత్ర ఉందన్నారు.నరేడ్ల శ్రీనివాస్ కి నివాళులు అర్పిస్తూ వారి ఆశయాలను ముందుకు తీసుకుపోతామన్నారు.ఈ కార్యక్రమంలో ,జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్,కరీంనగర్ ఫిలిం సొసైటీ అధ్యక్షుడు పొన్నం రవిచంద్ర,అధికారులు,జిల్లా ముఖ్య నేతలు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు... ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి..

**శంకరపట్నం, ప్రభాతవార్త:**

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి కల నెరవేర్చేందుకే కాంగ్రెస్ ప్రభుత్వము ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ క్నవ్వపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం తాడికల్, కేశవపట్నం, ఆముదాల పల్లి , గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని, తప్పకుండా ఇల్లు ఇస్తామని, లబ్ధిదారులు నెలరోజు సమయంలో అధికారుల పర్యవేక్షణలో ఇల్లు నిర్మాణం పనులు చేసుకోవాలని ,జాప్యం చేస్తే ఇల్లు రద్దు చేయడం జరుగుతుందని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు. మధ్య దళారుల మాయ మాటలు నమ్మి ఎవరికి డబ్బులు ఇవ్వవద్దని, అలాంటి సంఘటనలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని అన్నారు. లబ్ధిదారులకు బేస్మిట్ వరకు లక్ష రూపాయలు, గోడలు రూపు లెవెల్ లక్ష రూపాయలు, స్లాబ్ వేసిన తర్వాత రెండు లక్షలు, ఇంటి నిర్మాణం పూర్తి అయిన తర్వాత లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, ఎస్సీల ఎస్టి గృహాలకు ఆరు లక్షల రూపాయలు మంజూరు అవుతుందని, ఈ అవకాశాన్ని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడిగంగాధర్, డి ఈ రమణ, తహసిల్దార్ కే సురేఖ, ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్, ఎంపీ ఓ ప్రభాకర్, మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, మచ్చ గిరింద్ర స్వామి దేవస్థానం చైర్మన్ ఉప్పుగల్లు మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, జిల్లా పార్టీ కార్యదర్శి బండారి తిరుపతి ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెపు అజయ్ మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కవపద్మ మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు చింత రెడ్డి పద్మ,మాజీ ఉపసర్పంచులు వెంగళ శ్రీనివాస్, ఆడితం కుమార్ , కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, జనగం శ్రీనివాస్ గౌడ్, రాజయ్య , వివిధ గ్రామాల గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

# ఆంగ్ల భాష క్రెడిట్స్ తగ్గింపుపై ఆన్లైన్ సమావేశం

## ఉన్నత విద్యామండలిపునరాలోచించాలి

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి డిగ్రీ కళాశాలల్లో ఆంగ్ల భాషకు కేటాయించిన 20 క్రెడిట్స్ నీ 12కు తగ్గించాలనే ప్రతిపాదన సరికాదని,ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ఉన్నత విద్యామండలి విరమించుకోవాలని కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగ అధ్యాపకులు విజ్ఞప్తి చేశారు.విభాగాధిపతి విజయప్రకాశ్ తోపాటు విశ్వవిద్యాలయ పరిధిలోని ఆంగ్ల అధ్యాపకులతో అత్యవసర ఆన్లైన్ సమావేశం బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్ డా. బి. దీపా జ్యోతి శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ క్రెడిట్ తగ్గింపు అనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు.దీంతో భాషకు చాలా అన్యాయం జరుగుతుందని వివరించారు. 20 క్రెడిట్స్ ను యధావిధిగా కొనసాగించాలని తీర్మానాన్ని చేసారు. క్రెడిట్స్ తగ్గించే నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న గ్రామీణ ప్రాంత విద్యార్థులకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. అంతేకాకుండా విదేశాలకు పైచదువుల నిమిత్తం వెళ్లే వారికి కూడా ఈ క్రెడిట్స్ సరిపోకపోవడంతో ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాలు ఆంగ్ల భాష ప్రాధాన్యతను గుర్తించి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటే, రాష్ట్రంలో మాత్రం ఆంగ్ల భాషకు ప్రాధాన్యత తగ్గించేలా ఉన్నత విద్యామండలి ఏక పక్ష నిర్ణయాలు సరికాదన్నారు. ఒకవైపు రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తూ డిగ్రీ విద్యార్థులకు వివిధ నైపుణ్యాలను నేర్పిస్తామంటూ, మరోపక్క ఆంగ్ల భాషప్రాధాన్యత తగ్గించడం ఎంత వరకు సమంజసమో ఆలోచించాలన్నారు. ఈ సమావేశంలో ఎక్స టర్నల్ మెంబెర్ డా. నిర్మల, విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ కళాశాలల ఆంగ్ల అధ్యాపకులు డా.ఎస్.ఓదెలు కుమార్, తిరుపతి, డా. దామోదర్, సుజిత, రాజ్, వెంకట్ సాయి,తదితరులు పాల్గొని వారి అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

# మాజీ జెడ్పిటిసి జన్మదిన వేడుకలు

**శంకరపట్నం, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో ఘనంగా మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర బీసీ రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శ్రీనివాస్ గౌడ్ గత కొన్ని సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవలు అందిస్తున్నారని అతనికి త్వరలోనే సముచిత స్థానం కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కపంపల్లి సత్యనారాయణ మండల పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ మత్స్య గిరింద్ర స్వామి ఆలయ చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కవ్వ పద్మ శ్రీనివాస్ రెడ్డి, మహిళా మండల పార్టీ అధ్యక్షురాలు చింతరెడ్డి పద్మ, మాజీ సర్పంచులు రాజ కొమురయ్య, బండారి స్వప్న తిరుపతి, కీసర సుజాత సంపత్ , అధ్యక్షులు గొట్టే మధు, మొలుగూరి సదానందం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెపు అజయ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మహమ్మద్ షారుక్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గండికోట రవి, మాజీ ఉప సర్పంచ్లు అడితం కుమార్, వెంగళ శ్రీనివాస్, కన్నబోయిన జంపయ్య మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొజ్జ చంద్రమోళి, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గండికోట రవి, కాంగ్రెస్ నాయకులు గోడిశాల ప్రవీణ్, జనగం శ్రీనివాస్ గౌడు సంతోష్, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పేదల ఆరోగ్యం పట్ల.. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది.. ఒడితల ప్రణవ్

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల ఆరోగ్యం పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులను కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా తర్చిదిద్ది, సర్కారు దవాఖానలలోనే సకల విధాల వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందని, మరికొన్ని వ్యాధులకు ప్రైవేట్ కార్పోరేట్ ఆసుపత్రులలో చికిత్స చేయించుకున్న పేదలకు రాష్ట్ర ప్రభుత్వం సిఎంఆర్ఎఫ్ ఫండ్ కింద ఆర్థికంగా ఆదుకుంటున్నదని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండలాలకు చెందిన 86 మంది లబ్దిదారులకు 30లక్షల 44వేల విలువ గల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ప్రణవ్ చేతుల మీదుగా అందజేసారు. అనంతరం ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి ఇప్పటి వరకు విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిందని రానున్న రోజుల్లో మరిన్ని రోగాలకు ప్రభుత్వం ఉచితంగా వైద్యాన్ని అందించే సదుపాయాలను పరిశీలిస్తుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తుందని ఇలాంటి ప్రజాప్రభుత్వాన్ని ప్రజలు ఆధారించి, ఆశీర్వదించాలని ప్రణవ్ విజ్ఞప్తి చేసారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికి డబుల్ బెడ్రూం ఇండ్లు, నివేశ స్థలాలు ఉండి ఇండ్లు కట్టుకునేవారికి ఇండ్ల పంపిణీ, రేషన్ కార్డులు, పెన్షన్లు వివక్షలకు తావులేకుండా అధికార యంత్రాంగం పనిచేస్తుందన్నారు. ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు తీరుపై అవగాహన పెంచుకోవాలని కోరారు. ఒకే ప్రాంతంలో, ఒకే రోజు, రాత్రికి రాత్రే అందరికి ఫలాలు అందరికి అందవని, దశల వారిగా అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేవిధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జమ్మికుంట పట్టణంలో 4లక్షల 79వేల 500 చెక్కులు, జమ్మికుంట రూరల్లో 9లక్షల 73వేల 500 రూపాయల చెక్కులు, ఇల్లందకుంట మండలంలో 4లక్షల 75వేల రూపాయల చెక్కులు, వీణవంక మండలంలో 11లక్షల 16వేల చెక్కులు మొత్తం 30 లక్షల 44వేల రూపాయల విలువ గల చెక్కులను లబ్దిదారులకు అందజేయడం జరిగిందన్నారు. లబ్దిదారులు వెనువెంటనే వారి బ్యాంకు ఖాతాలో డిపాజిట్ చేసుకోవాలని ప్రణవ్ బాబు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, దేవస్థానం ఛైర్మన్ కొలిపాక శంకర్, దేశిని కోటి, సుంకరి రమేష్, జమ్మికుంట మార్కెట్ వైస్ ఛైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, గూడెపు సారంగపాణి, సాయిని రవి, తోట స్వప్న, బొంగోని వీరన్న, మారెపల్లి భిక్షపతి, పొనగంటి మల్లయ్య, పర్లపల్లి నాగరాజు, పూదరి రేణుక శివకుమార్, మొలుగూరి సదయ్య, వి పర్శురాములు, యండి సలీం, పిడుగు భాగ్యలతో పాటు వందలాది మంది కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# అపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి.. శాంతి చర్చలు జరపాలి..

**నారయాణ్‌పూర్ ఎన్‌కౌంటర్ ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి..**

**పౌర హక్కుల సంఘం నాయకుల డిమాండ్**

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చత్తీస్‌ఘడ్, ఒడిస్సా, తెలంగాణ సరిహద్దుల్లో నిత్యం ఎక్కడో ఒక చోట ఎన్‌కౌంటర్‌లలో నక్సల్స్ పదుల సంఖ్యలో మృత్యువాత పడుతున్నారని, హింస, రక్తపాతం ప్రజాస్వామ్యానికి అంత మంచిది కాదని, తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అపరేషన్ కగార్‌ను నిలిపివేసి, మావోయిస్టు నక్సల్స్‌తో మధ్యవర్తుల ద్వారా చర్చలు జరపాలని కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలో పౌరసంఘాలు, ప్రజా సంఘాలు అత్యవసరంగా ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసాయి. అపరేషన్ కగార్ పేరుతో ఇప్పటి వరకు అమాయకులైన 468మందికి పైగా ఆదివాసీలు మావోయిస్టులను ఎన్‌కౌంటర్‌లో కాల్చి చంపబడ్డారని, అవి అమాయక ప్రజలపై సాముహిక హత్యకాండ అని, పౌరహక్కుల సంఘం నేతలు అభిప్రాయపడ్డారు. భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామిక దేశమని, పెద్ద రాజ్యాంగం ప్రాథమిక హక్కులను, ఆదేశిక సూత్రాలను రాజ్యాంగ పరమైన, చట్టపరమైన విధంగా పరిపాలన ఉండాలని అందులో ప్రధానమైనది దేశంలో పుట్టిన ప్రతి పౌరునికి జీవించే హక్కు ఆర్టికల్ 21 కల్పించబడిందని ప్రజాసంఘాల నాయకులు ముక్తెర రాజు, వేల్పుల రత్నం, తునికి సమ్మయ్యలు గుర్తు చేసారు. జీవించే హక్కుకు పూర్తి విర్ధుదంగా ప్రజాస్వామికంగా ఎన్‌కౌంటర్ రూపంలో ప్రజలను చంపుతున్నారని, దీనిని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజాసంఘాల వాదులు, సామాజిక వేత్తలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారని వారు అన్నారు. ఒకవైపు మావోయిస్టు పార్టీ తాము కాల్పులను విరమిస్తూ శాంతి చర్చలకు సిద్దమని అనేక పర్యాయాలు లేఖలు, వీడియోల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసిన ప్రభుత్వం విస్మరిస్తు వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శాంతి చర్చల ప్రతిపాదనలకు నేటికి మావోయిస్టు పార్టీ కట్టుబడి ఉందని, కగార్ పేరుతో హత్యకాండ కొనసాగుతున్నదని వారు ఆరోపించారు. ఇందులో భాగంగానే మే 21వ తేదిన చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని నారయణ్‌పూర్ జిల్లాలోని అంబుజ్‌మడ్ ప్రాంతంలో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో పాటు మరో 26మందిని ఎన్‌కౌంటర్‌ల రూపంలో హత్యగావించబడ్డారని ప్రజా సంఘాలు ఆవేదన వ్యక్తం చేసాయి. నిత్యం జరుగుతున్న హత్యకాండను చూస్తే ఇవి ఎన్‌కౌంటర్‌లు కావని, ఏకపక్షంగా పట్టుకుని కాల్చి చంపినట్లుగా అర్థం అవుతున్నదని, ఈ ఎన్‌కౌంటర్‌లపై సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని ప్రజాసంఘాలు, పౌరహక్కుల సంఘాల నేతలు డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో పశువుల స్వామి, సందెల్ల వెంకన్న, మొలుగు రమేష్, వేల్పుల ప్రభాకర్, కొలుగూరి బుచ్చయ్య, గద్దం సంజీవ్, ఎనగందుల కిష్టయ్య, గజవెల్లి మురళి, పెట్టెం కుమారస్వామి, కొత్తూరి ఇంద్రాసేనా, కొత్తూరు రమేష్, కొలుగూరి ప్రవీణ్, యండి మహ్మద్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాలలో భాగస్వాములై ఆర్థిక పురోగతి సాధించాలి

## -- మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉమెన్ ఫర్ ట్రీస్ అమృత్ 2.0 లో భాగంగా మహిళలు అన్ని రంగాలలో భాగస్వాములై ఆర్థిక పురోగతిని సాధించాలని మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్ అన్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని నాయిని చెరువు ప్రాంతంలో మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్, మెప్మా డీఎంసీ శ్రీవాణి, మెప్మా ఇంచార్జి టిఎంసి జ్యోతి, సీఎల్ ఆర్పీ మంజుల లు పరిశీలించి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్, మెప్మా డీఎంసీ శ్రీవాణిలు మాట్లాడుతూ మహిళా సంఘంలోని సభ్యులు రానున్న వర్షాకాలంలో మొక్కలు నాటి, జియో ట్యాగ్ ద్వారా వాటిని విధిగా సంరక్షించాలన్నారు. మొక్కలు సక్రమంగా పెరిగే విధంగా పూర్తి బాధ్యత సంఘ సభ్యులదే ఉంటుందని ఆయన అన్నారు. వర్షాకాలంలో కానీ చలి కాలంలో కానీ ఎండ కాలంలో కానీ వాటిని సంరక్షించి, వాటి పరిరక్షించాలని ఆయన పిలుపు నిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రానున్న రోజుల్లో నాయిని చెరువును మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేయబోతున్నట్లు కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీకాంత్, ఆర్పీలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# గూడూరు రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

కమలాపూర్, ప్రభాత వార్త:

గూడూరు రైతు వేదికలో " రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు " కార్యక్రమంను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు రైతులకు వివిధ వ్యవసాయ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఆవశ్యకత, యూరియా వినియోగాన్ని




తగ్గించడం, సమగ్ర సస్యరక్షణ విధానాలు, పంట కాలం ముగిసిన తర్వాత పంట అవశేషాలను కాల్చకుండా భూమిలోనే కలియదున్నాలని సూచించారు. ఏఈఓ రాజ్ కుమార్ మాట్లాడుతూ.... రైతులు తొందరపడి విత్తనాలు విత్తవద్దని, లూసుగా అమ్మే విత్తనాలను కొనవద్దని సూచించారు. అలాగే సబ్సిడీపై జీలుగా, జనుము విత్తనాలు పంపిణీ చేయబడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం రైతులకు వారి పంట ఉత్పత్తిని మెరుగుపరచడానికి, నష్టాలను తగ్గించడానికి సహాయపడే లక్ష్యంతో నిర్వహించారు. శాస్త్రవేత్తలు, అధికారులు, రైతులకు అవసరమైన సలహాలు, మార్గదర్శకత్వం అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తొటం ఝాన్సీ రాణి రవీందర్, వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ పేరాల సంపత్ రావు, ఏవో రాజ్ కుమార్, ఏవో అఫ్జల్ పాషా, శాస్త్రవేత్తలు డాక్టర్ ఓం ప్రకాష్, డాక్టర్ మాధవి, ఏఈఓ ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు

## -- కమలాపూర్ సిఐ హరికృష్ణ

కమలాపూర్, ప్రభాత వార్త:

ఫర్టిలైజర్ షాపు యజమానులు రైతులకు నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన పురుగుమందులు విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కమలాపూర్ సిఐ హరికృష్ణ హెచ్చరించారు. వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు కమలాపూర్ మండల పరిధిలో ఉన్న సీడ్స్ ఫర్టిలైజర్ షాపు లలో వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ తో సిఐ హరికృష్ణ తనిఖీ లు నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా స్టాక్ రిజిష్టర్, డెలివరీ రిజిష్టర్, బిల్ బుక్, పలు రికార్డ్స్ లను తనిఖీ చేసి షాప్ లో ఉన్నా సీడ్స్, ఫర్టిలైజర్ పరిశీలించారు. నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు, కాలం చెల్లిన పురుగు మందులు, నకిలీ పురుగు మందులు అమ్మే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. తరచుగా షాపులను తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. రైతులను మోసం చేయాలని చూసే షాపు యజమానులపై కఠినంగా వ్యవహరిస్తామని, రైతులు కూడా అప్రమత్తంగా ఉండి వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలని కోరారు. ఏ షాపులో కొన్న తప్పకుండా బిల్ తీసుకోవాలన్నారు. గ్రామాలలో విడి విత్తనాలు, ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉన్నట్లు నకిలీ పురుగు మందులు కాలం చెల్లిన పురుగుమందులో విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 లేదా పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని సిఐ విజ్ఞప్తి చేశారు.



# ప్రభుత్వ బ్యాంకులకు దీటుగా సహకార బ్యాంకులు

### నూతన కేడీసీసీ బ్యాంకు భవన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే

సుల్తానాబాద్, ప్రభాతవార్త: ప్రభుత్వ బ్యాంకులకు దీటుగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బ్యాంకులు వేలకోట్ల లాభాలలో ముందుకు సాగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, కే డి సి సి బి రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు రవీందర్రావు అన్నారు. శుక్రవారం కే డి సి సి బి బ్యాంకు నూతన భవనాన్ని ప్రారంభం చేసిన అనంతరం వారు మాట్లాడుతూ రెండున్నర కోట్ల వ్యయంతో కేడీసీసీ బ్యాంకు నూతన భవన నిర్మాణంతో రైతులకు ఖాతాదారులకు ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుందని, భారతదేశంలోనే సహకార సంఘాలకు మంచి గుర్తింపు ఉందని, ఈ సంవత్సరం 121 ఒక కోట్ల లాభం సాధించిందన్నారు. జిల్లాలో నాలుగు సొసైటీలకు 5 ఎకరాల స్థలమించి సోలార్ ప్లాంటు ఏర్పాటు చేస్తున్నట్లు దీనికి కలెక్టర్ ముందుండి సహకారం అందించారని పేర్కొన్నారు. సహకార సంఘాలతో రైతులు ఎంతో దిన దినం అభివృద్ధి చెందుతున్నారని పేర్కొన్నారు. సన్న వడ్లకు బోనస్ చెల్లించడం తెలంగాణ రాష్ట్రంలోనే పెద్దపల్లి జిల్లా ముందంజలో ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాల సంస్థ జిల్లా అధ్యక్షుడు అంతటీ అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కేడిసిసిబి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పింగళి రమేష్, జిల్లా డైరెక్టర్, సుల్తానాబాద్ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, డిసిఒ శ్రీ మాల, మచ్చిడి మోహన్ రెడ్డి, కేడీసీసీబీ సీఈఓ సత్యనారాయణ,



డీజీఎం బ్రహ్మానం దరావు, సింగిల్ విండో చైర్మన్లు విజయభాస్కర్ రెడ్డి, దేవరనేని మోహన్ రావు, జూపల్లి సందీప్ రావు, కోట వీణ రాజమల్లారెడ్డి, గడ్డం మహిపాల్ రెడ్డి, గోపాలరావు, సీఈవోలు వడ్లకొండ రమేష్, బూ రుగు సంతోష్ , బొంగోని శంకరయ్య గౌడ్, నభోద్దీన్, సతీష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో జరిగే భోధనాభ్యసన ప్రక్రియలు, విద్యా ర్థుల అభివృద్ధి తల్లిదండ్రులకు తెలియజేయడం ద్వారా వారిలో విశ్వాసం పెంపొందించి విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యా యులు కృషి చేయాలని ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొము రయ్య సూచించారు. పెద్దపల్లి జడ్పిహెచ్ఎస్ బాలుర, బాలికల పాఠశాలల్లో జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణ శిబిరాలకు శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులలో నైపుణ్య అభివృద్ధి పెంపొందించేలా, విద్యార్థులు అన్ని రంగాలలో రాణించేలా బోధనాభ్యాస ప్రక్రియ జరిగేలా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ మల్కా కొమురయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మాధవి, పెద్దపల్లి మండల విద్యాది



. కారి సురేందర్ కుమార్, డిసిబి సెక్రటరీ హన్మంతు, జిల్లా సెక్టోరల్ అధికారులు పిఎం షేక్, పెద్దపల్లి బాలికల జిల్లా పరిషత్ ప్రధానోపా ధ్యాయురాలు అరుణ, ఉపాధ్యాయులు పాల్గొ న్నారు.

# మంత్రి శ్రీధర్‌బాబు ఎదుగుదలను ఓర్వలేకనే విమర్శలు

### మంత్రి శ్రీధర్ బాబు, ఆయన సతీమణిపై విమర్శలు చేస్తే తాట తీస్తాం
### ఐఎన్‌టియుసి ఆర్జీ 2 వైస్ ప్రెసిడెంట్ బదావత్ శంకర్ నాయక్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:




తెలంగాణ అభివృద్ధి కోసం అహర్నిషలు శ్రమిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు ఎదుగుదలను చూసి జీర్ణించుకోలేక కొంత మంది విమర్శలు చేస్తున్నారని, అనవసరపు రాద్ధాంతం చేస్తూ మంత్రిని బద్నాం చేసేందుకు ఉవ్విలూరు తున్నారని ఐఎన్‌టియుసి ఆర్జీ 2 వైస్ ప్రెసిడెంట్ బదావత్ శంకర్ నాయక్, సెంట్రల్ జాయింట్ జనరల్ సెక్రటరీ దశరథం గౌడ్, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాలిగామ మల్లేష్ అన్నారు. ఐఎన్‌టియుసి ఓసిపి 3 ప్రాజెక్ట్ సెక్రటరీ కొంగర రవీందర్ అధ్యక్షతన యైటింక్లయిన్‌కాలనీలోని ఐఎన్ టియుసి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడారు. కుల మతాలకు అతీతమైన ప్రజల పక్షపాతి మంత్రి శ్రీధర్‌బాబు అని, ఏ పార్టీల్కోనైనా స్వల్ప మిత్ర వైరు ధ్యాలు సహజమేనని, కానీ కొంత మంది ప్రజల ఆదరణకు నోచుకోని, నాయకులమని చెప్పుకొని తిరిగే వారు కూడా తమ పార్టీ అంతర్గత విషయాల్లో తలదూర్చడం ఏ రాజకీయ నీతో స్పష్టం చేయాలన్నారు. అంతేగాకుండా మంత్రి శ్రీధర్‌బాబు సతీమణిపై సైతం విమర్శలు చేస్తున్నారని, ఆమె భారత దేశ బ్యూరో క్రాట్స్ చరిత్రలోనే అత్యంత వివాద రహితురాలుగా ప్రతి ఒక్కరి ఆదరాభిమానాలు, మన్ననలను పొందిన గొప్ప నిస్వార్థ మానవతా మూర్తి అని కొనియాడారు. మంత్రి శ్రీధర్ బాబు, ఆయన సతీమణిపై విమర్శలు చేస్తే తాట తీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోకల సమ్మయ్య, కొంగర రవీందర్, వానాల అశోక్, వంగ సురేష్, కిషన్ నాయక్, వీరారెడ్డి, కృష్ణ, అనిల్ నాయక్, పోచంపల్లి మధు, మధుసూదన్, పింగిలి సుదర్శన్, గట్ల తిరుపతి రెడ్డి, రాసకట్ల సదానందం, ఒరె కొమురయ్య, సంపత్ రెడ్డి, నరసింహా రెడ్డి, కుమార్, కే.రాజేందర్, నక్క శ్రీనివాస్, కంచర్ల మురళీ, సదన్న తదితరులున్నారు.

# కష్టాన్ని దోచుకుంటూ అరకొర జీతాల్లోనూ కోతలు

### ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్

గోదావరిఖని, ప్రభాతవార్త: రాష్ట్రంలోని సర్కారీ దవాఖానల్లో పనిచేసే కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది కష్టాన్ని కాంట్రాక్టర్లు దోచుకుంటున్నారని ఇచ్చే అరకొర జీతంలోనూ కోత పెడుతున్నారని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు. లెక్కల్లో మాత్రం పూర్తిగా చెల్లిస్తున్నట్లు చూపుతున్నారని ఇలా నెలకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.2.60 కోట్లకు పైగా దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు. దీనిపై కార్మిక సంఘాల నేతలు పలుమార్లు వైద్య, విద్య సంచాలకులు, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారని, గతేడాది కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శిని కలిసి జీవో ప్రకారం వేతనాలు అందడం లేదని, చర్య తీసుకోవాలని కోరారని, అయితే గత సర్కారు స్పందించలేదని, ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో మరోమారు కార్మికులంతా ఇటీవల డిఎంఈని కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారని, ఈ విషయంలో



వెంటనే జోక్యం చేసుకోవాలని కేంద్ర కార్మిక శాఖ ఉన్నతాధికారులకు కూడా లేఖలు రాశారని, కార్మికుల వేతనాల నుంచి పిఎఫ్, ఈఎస్ఐ పేరిట కట్ చేస్తున్న మొత్తాన్ని కూడా సరిగా జమా చేయడం లేదని, ఒక్కో కార్మికుడి వేతనం నుంచి ఆ రెండిటి పేరిట రూ.5,507 కట్ చేయడం సరికాదన్నారు.

## పెద్దపల్లి వార్త



# రహదారిని ఆనుకొని ఉన్న షెడ్ల తొలగింపు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



మున్సిపల్ పరిధిలోని స్థానిక కూరగాయల మార్కెట్ ఎదురుగా మూలమలుపు వద్ద గల దుకాణాలు రాజీవ్ రహదారినీ ఆనుకొని ఏర్పాటు చేయగా శుక్రవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ ఆదేశాల మేరకు సిబ్బంది ఉదయాన్నే చికెన్ సెంటర్ జాలిలను, షెడ్లను, తదితర వాటిని తొలగించారు. రాజీవ్ రహదారిని ఆనుకొని దుకాణదారులు ముందుకు ఏర్పాటు చేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఎవరు కూడా రహదారి పైన ఏర్పాటు చేయవద్దని కమిషనర్ సూచించారు. రోడ్డును ఆనుకొని ఉన్న వాటిని తొలగించడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ మున్సిపల్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# జనక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పూసాల

గోదావరిఖని, ప్రభాతవార్త:



రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్‌ను గోదావరిఖనిలోని నివాసంలో ఉమ్మడి రాష్ట్రాల ఐఎన్‌టియుసి కార్యదర్శి పూసాల తిరుపతి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై ఆయనతో చర్చించారు.

# సింగరేణి అధికారుల సంఘం అత్యవసర సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి అధికారుల సంఘం ఆర్జీ 2, 3 ఏరియాల ప్రతినిధుల అత్యవసర సమావేశం ఆర్జీ 2 వైస్ ప్రెసిడెంట్ పాల నరేష్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథులుగా బిఇసి జనరల్ సెక్రటరీ పెద్ది నర్సింహులు, వైస్ ప్రెసిడెంట్ పి.శ్రీనివాస్ హాజరయ్యారు. పిఆర్‌సి చెల్లింపు, ఉచిత విద్యుత్, ఫీజురియంబర్స్‌మెంట్, ఇతర సమస్యల పరిష్కారంలో యాజమాన్యం చేస్తున్న జాప్యంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, సమస్యల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ సందర్భంగా నిర్ణయించారు.

# మూడుపులు ముట్టజెప్పి మొక్కులు చెల్లించి తిరుగు పయనమైన అంజన్న భక్తులు

**మల్యాల, ప్రభాతవార్త:** ఈనెల 20 నుండి 22 వరకు ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు వైభవంగా జరగా, జయంతి రోజు గురువారం రాత్రి వరకు కూడా దీక్షా స్వాములు కొండపైకి చేరి ఇరుముడులను విప్పి మొక్కులు చెల్లించుకుని, మాల విరమణ చేసుకుని తమను చల్లంగా చూడమని అంజన్నను వేడుకున్నారు, రాత్రి కొండగట్టులోనే నిద్రించి మరునాడు శుక్రవారం అంజన్నను మనసారా తరించుకుని, తిరుగు పయనమ య్యారు. ఇదిలా ఉండగా, జయంతి ఉత్సవాలు ముగిసినప్పటికీ ఆలయానికి భక్తుల రద్దీ కొనసాగుతోంది, శుక్రవారం రోజు కూడా ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి శ్రీ స్వామివారిని దర్శించు కున్నారు. కాగా ఈ జయంతికి అకస్మాత్తుగా వాతావరణం మార్పులతో ఎండలు తగ్గి వర్షాలు కురవడంతో జయంతికి వచ్చిన భక్తులు అసౌకర్యానికి



గురయ్యారు, అంతేకాకుండా వర్షం వల్ల చిరు వ్యాపారులు తమ ఉపాధి లేకుండా పోయిందనీ ఆవేదన వ్యక్తం చేశారు.

## మల్యాలలో రాజీవ్ యువ వికాస లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

**మల్యాల, ప్రభాతవార్త:**



మల్యాల మండలంలో రాజీవ్ యువ వికాస పథకానికి స్వయం ఉపాధి ,వ్యక్తిగత రుణాలు పొందుటకు గాను దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శుక్రవారం మల్యాల మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు, ఈ సందర్భంగా మొదటిరోజు ఈ బీసీ, మైనార్టీ, ఎస్టీ కులాల అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహించగా, ఈ బీసీ కి చెందిన 12 మంది, మైనార్టీ కి చెందిన 46 మంది, ఎస్ టి కి చెందిన 4గురు మొత్తం 62 మంది హాజరయ్యారు.ఈ సందర్భంగా,అభ్యర్థుల ఆన్లైన్ దరఖాస్తులను, కుల, ఆదాయ, పాన్ కార్డు, ఆధార్, విద్యార్హతల సర్టిఫికెట్లను పరిశీలన చేశారు, కార్యక్రమంలో మల్యాల ఎంపీడీవో స్వాతి, కేడిసిసిబి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి ఎస్సీ కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నియంత్రణకు నిరంతరం పోలీసులు పని చేయాలి

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



మత్తు పదార్థాలు నిరంతరం పోలీసులు నిరంతరం పనిచేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. శుక్రవారం రాత్రి సిపి సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్‌లోని పరిసరాలను, రిసెప్షన్ గదిని పరిశీలించి పోలీస్ సిబ్బందిని అడిగి పిర్యాదుల వివరాలను అడిగి తెలుసుకొన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యను తెలుసుకొని వారికీ భరోసా నమ్మకం కల్పించాలని చట్టపరిధిలో సమస్య పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సీపీ ఎస్ఐ శ్రవణ్ కుమార్ ను అడిగి తెలుసుకోవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతున్నాయని, సమస్యాత్మక గ్రామాల, సరిహద్దు ప్రాంత వివరాలు, రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్స్ , అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను ఎస్ఐ ని అడిగి తెలుసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను అడిగి తెలుసుకున్నారు. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి అక్రమ రవాణా, సరఫరా, నిల్వ, సేవించే వారిపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని, నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, నిరంతం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు.

## కొండగట్టు వద్ద ఘనంగా హిందూ మహాసభ

**మల్యాల, ప్రభాత వార్త:**



విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ సమితి తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మల్యాల మండలం కొండగట్టు వద్ద హిందూ మహాసభ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ ఆధ్యాత్మిక వేత్తలు, శ్వేశోక తీర్థ స్వామి, భైలూరు యోగేష్ ప్రభు , శ్రీ సద్గురు మహాదేవ్ స్వామీ, బహ్మ శ్రీ వీరదర్మజ స్వామి , అమోఘ్ దేశపతి , మువ్వ సుభా రాజేశ్వరి పాల్గొని ప్రసంగించారు, హిందువుగా పుట్టినందుకు గర్వపడాలని,ప్రతి ఇంట్లో రామాయణం, భగవద్గీత తప్పనిసరిగా ఉండాలని, మన పిల్లలకు తప్పనిసరిగా మనహిందూ ధర్మ గొప్పతనము గూర్చి చెప్పాలని, సనాతన ధర్మం గూర్చి పూర్తి అవగాహన కలిగి ఉండాలనీ, ప్రతి తల్లి తమ పిల్లలను వీర శివాజీ లాగా పెంచాలని మన ధర్మానికి అపదోస్తే ప్రతి ఒక్కరూ మరో శివాజీ కావాలన్నారు,ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు శాలిని రమేష్, ఉపాధ్యక్షులు పద్మ జగదీష్, వ్యవస్థాపక సభ్యులు బొమ్మెన పరమేష్, పవన్ కుమార్, శివ కుమార్ పాల్గొన్నారు,

## జిఎం కార్యాలయం ముందు ధర్నా

**గోదావరిఖని, ప్రభాతవార్త:**




సింగరేణిలో మారుపేర్ల విజిలెన్స్ పెండిరగ్ కేసులను పరిష్కరించాలని ఆర్జీ 1 జిఎం కార్యాలయం ముందు ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ మాట్లాడుతూ సింగరేణిలో గత 30 సంవత్సరాలుగా సర్వీస్ పూర్తి చేసి అనారోగ్య కారణాల వలన కార్పొరేట్ మెడికల్ బోర్డు వారిచే మెడికల్ ఇన్‌వాలిడేట్ ఉద్యోగం కొరకు దరఖాస్తు చేసుకుంటే విజిలెన్స్ అధికారులు మారుపేర్లపై ఉద్యోగం చేసిన వారిని రెండు పేర్లు ఉన్నాయని కారణంతో దరఖాస్తు చేసుకున్న డిపెండెంట్ కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకుండా గత 15 సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం ప్రభుత్వం మారుపేర్ల సమస్యను పరిష్కరించి విజిలెన్స్ పెండిరగ్ కేసుల బాధితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో నాయకులు ఈ.నరేష్, బి.అశోక్, మారుపేర్ల బాధిత సంఘం నాయకులు శ్రావణ్, శ్రీనివాస్, రామిల్ల సందీప్, కొమరమ్మ, వెంకటేష్, రాజు, రామగుండం రీజియన్ కార్యదర్శి ఈ.రామకృష్ణ, నాయకులు జి.మల్లేశం, చింతల శేఖర్, ఎన్.ప్రసాద్, ఎ.చంద్రయ్య, ఎం.కొమురయ్య, ఎడ్ల రవికుమార్, సదానందం తదితరులున్నారు.

# చొప్పదండి వార్త

## మానవత్వం చాటిన మహిళ హోంగార్డుకి ఎమ్మెల్యే సత్కారం

**మల్యాల, ప్రభాతవార్త:**



కొండగట్టు ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఈనెల 22న జరిగిన పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ ఆంజనేయస్వామి దర్శనానికి కొండపైకి వచ్చిన చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన వృద్ధ భక్తురాలు బండారి శంకరమ్మ అస్వస్థతకు గురికాగా, విధి నిర్వహణలో ఉన్న లేడీ హోంగార్డు కేసరి స్వరూప గమనించి తన భుజాలపై మోసుకెళ్లి 108 లో జగిత్యాల ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించిన విషయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం మహిళ హోంగార్డును అభినందించి శాలువాతో సత్కరించి ప్రోత్సాహకంగా నగదు అందించారు. కార్యక్రమంలో కొండగట్టు ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్, మల్యాల మండల అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి, ఆదిరెడ్డి, నారాయణ గౌడ్ పాల్గొన్నారు.

## మల్యాలలో భారీ వర్షం

### -జలమయమైన రోడ్లు

**మల్యాల, ప్రభాతవార్త:**



మల్యాల మండలంలో శుక్రవారం భారీ వర్షం కురిసింది, సాయంత్రం వేళలో కురిసిన భారీ వర్షం వల్ల ప్రధాన రోడ్ల వెంట వరద నీరు ప్రవహించింది, ప్రతి శుక్రవారం జరిగే వారసంతకు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వ్యాపారస్తులు, భారీ వర్షంతో అనేక ఇబ్బందులు పడ్డారు, శుక్రవారం సంతలో సరుకులు కొనేందుకు కూడా వచ్చిన జనం వర్షంలో తడిసి ముద్దయ్యారు, వర్షమూలంగా గ్రామాలతో పాటు పలు వార్డులలో కూడా రోడ్లన్నీ బురద మయమయ్యాయి, రోడ్ల వెంబడి చెట్ల కొమ్మలు విరిగిపడి రాకపోకలకు అంతరాయం కలిగింది, అంతేకాకుండా, పలుమార్లు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది,

## టిజిఆర్‌జెసిలో విద్యార్థిని ప్రతిభ

**చొప్పదండి ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని టీజీ ఆర్ జె సి లో అత్యున్నత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో 1754 ర్యాంకును సాధించారు. ఈ మేరకు పూసల సాయి కీర్తన ఇంటర్మీడియట్ ఎంపిసి విభాగంలో రాష్ట్ర స్థాయి లో 1754 ర్యాంకు సాధించారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 524 మార్కులు సాధించి పాఠశాల స్థాయిలో 3వ ర్యాంకు సాధించినందులకు సాయి కీర్తన ను పాఠశాల ప్రధానోపా ధ్యాయులు పైడిపల్లి లక్ష్మణ్ కుమార్ ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. పదవ తరగతిలో పాఠశాల స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించి పాఠశాల కు మంచి పేరు సాధించిన ఎనుగుల జ్యోతి 544, ఎన్నం లాస్య540 లను అభినందించారు. విద్యార్థులు వారి బావి జీవితంలో చదువు పై శ్రద్ధ చేసి మంచి పొజిషన్ లో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయుడు కానిగంటి రాజమౌళి,పాఠశాల సిబ్బంది విజయలక్ష్మి ్మ, విజయ విద్యార్థులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు రైతులకు అపార నష్టం

## భారీ వర్షానికి తడిసిన వరి ధాన్యం

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని గత మూడు రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం తడిసి మొలకెత్తాయి. తూకం వేసిన వరి ధాన్యం బస్తాలు తడిసిపోయి అన్నదాతకు అపరనష్టం వాటిల్లింది. రుద్రంగి మండల కేంద్రంలోని తాతమ్మ ఏరియా, ఒడ్డెరకాలని, మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన కొనుగోలులో కేంద్రాల్లో గత నాలుగు రోజుకిందట కొనుగోలు చేసిన వరి ధాన్యం రైస్ మిల్లులకు తరలించకపోవడంతో సుమారు 7 లారీల ధాన్యం బస్తాలు ఆకాల వర్షానికి తడిసిపోయాయని రైతులు ఆవేదవ్యక్తం చేస్తున్నారు. మ్యాచర్ కు వచ్చి నెల రోజులు అవుతున్న తూకం కాక రైతులు ఇబ్బంది పడుతున్నారు. ధాన్యం బస్తాలపై టార్పలిన్ కవర్ లు కప్పినప్పటికి వర్షం వరద నీరు ధాన్యం బస్తాల కింది నుంచి ప్రవహించడంతో బస్తాలు పూర్తిగా తడిసిపోయాయి. తడిసిన ధాన్యం బస్తాలను ఆరబెట్టడానికి రైతులు నానాతంటాలు పడుతున్నారు. లారీలు కొరత లేకుండా కొనుగోలు చేసిన ధాన్యంను వెంటవెంటనే తరలించాలని, అలాగే ధాన్యం కొనుగోల్లు వేగవంతం చేయాలని రైతులు



కోరుతున్నారు. ఈదురు గాలులతో కూడిఅకాల వర్షాలకు రైతులకు అపార నష్టంవాటిల్లింది. రైతులు ఆరుగాలం శ్రమించిపండించిన ధాన్యం వర్షార్పణమైంది. బుధవారం నుండి కురుస్తున్న వర్షానికి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని దాన్యం తడిసి ముద్దయింది. మండలంలోని, వరి ధాన్యం పూర్తిగా నీట మునిగి తడిసిపోయిందని రైతులు వాపోతున్నారు. రుద్రంగి గ్రామంలో రైతులకు వరి ధాన్యం సరైన స్థలం వడ్లబీటీ లేకపోవడంతో అందుబాటులో ఉన్న ప్రదేశంలో పొలం భూములలో ఆరబెట్టడంతో ఆ ప్రదేశంలో లోతట్టు ప్రాంతంగా ఉండటంతో అకాల వర్షాలకు వరి ధాన్యం పూర్తిగా నీట మునిగిందని రైతులు తెలిపారు. భారీ వర్షానికి తడిసిన వరి ధాన్యాలు మం డలంలో బుధవారం నుండి కురుస్తున్న భారీ వర్షాలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి కొనుగోలు కేంద్రాలలో దాన్యం వెంటనే వేగవంతంగా జరపాలని కోరారు. రైతులు వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉండటంతో రైతులు దిగులు చెందుతున్నారు. వారి ధాన్యం తడవ కుండా తాటి పాత్రులు వేసి ధాన్యాన్ని కాపాడు కుంటున్నారు. వరి ధాన్యం ఎప్పటికప్పటికి పంట దిగుబడి ఎక్కువగా రావడంతో ధాన్యం నిల్వలు ఎక్కువగా ఉండటంతో ఇప్పటివరకు గ్రామంలోని వరి ధాన్యం పూర్తి స్థాయిలో కొనుగోలు కాక చాలావరకు అలాగే మిగిలి ఉంది. ధాన్యం నిల్వలు పేరుకపోవడంతో వరి ధాన్యంతో పాటు కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిసంచులు వర్షంతో తడిసిపోయాయి. రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే కురిసిన వర్షానికి కొట్టుకపోయినవి అన్నారు. కాంట అయిన సంచులను వాటిని వెంటనే లోడింగ్ చేపించి పంపించాలని రైతులు నిర్వాహకులు కోరారు. ఆందోళన చెందుతున్న రైతులు. ఆరు నెలలు కష్టపడి పండించిన వారి ధాన్యాన్ని రక్షణగా కాపాడటం కోసం తీవ్ర ప్రయత్నం చేస్తు. ఎంతటి ప్రయత్నం చేసిన ఎదురుగాలుల వలన వరద నీటి వలన దాన్యం కింది భాగంలో పూర్తిగా నీట మునుగుతుందని తెలుపుతున్నారు. ఇప్పటికే లారీలను తెప్పించాలని రైతులు కోరుతున్నారు. నష్టపోయిన రైతులకు అధికారులు ఆదుకోవాలని కోరారు. నాయకులు సహకార సంఘాలు రైతుల బాధను అర్థం చేసుకోవలని కోరారు. చూసికంటతడి పెడుతున్న రైతులు ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతూ సాధ్యమైనంత వేగంగా మిగిలిన ధాన్యాన్ని తరలించడానికి ఏర్పాట్లు చేయాలని వేడుకుంటున్నారు.

# ఘనంగా జగదాంబ దేవి, సేవలాల్ విగ్రహా ప్రతిష్టా వేడుకులు

## హాజరైన మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండలం దేగావత్ తండా గ్రామంలో జగదాంబ దేవి, సేవలాల్ నూతన విగ్రహ ప్రతిష్టా మహోత్సవ వేడుకలు శుక్రవారం వైభవంగానిర్వహించారు. విగ్రహ ప్రతిష్టా మహోత్సవం సందర్భంగా నూతన ఆలయంలో గ్రామస్తులు హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టామహోత్సవానికి మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి హాజరై దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ జగదాంబ దేవి, సేవలాల్ ఎల్లప్పుడు ప్రజలపై, గిరిజన బిడ్డలపై ఉండాలని ఆకాంక్షి ంచారు. మానాల గ్రామం ఉద్యమ కాలం నుండినాతో వెంట నడిచిం దన్నారు. కేసీఆర్ సహకారంతో మానాల గ్రామ అభివృద్ధికి కృషి చేశామన్నారు. ఇక ముందు కుడా ఏ అవసరం ఉన్న పని చేయడానికి శాయశక్తులా కృషి చేస్తామన్నారు. కపగంతు గంగాప్రసాద్ దీక్షి తులు ఆధ్వర్యంలో పౌరాదేవి పీఠాధిపతి బాబు సింగ్ మహారాజ్, దీక్షా గురు ప్రేమ్సి ంగ్ మహారాజ్‌గారితో జగదాంబ దేవి, సేవలాల్ విగ్రహ ప్రాణ ప్రతిష్టా చేయడం జరిగిం దని, భక్తుల కోసం అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశామని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మాజీ ఎంపీపీ



గంగంస్వరూపరాణి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి, మాజీ సర్పంచ్లు దేగావత్ సరిత, మంగిలాల్, గుగులోత్ మోహన్, నాయకులు గంగంమహేష్, మంచె రాజేశం, దయ్యాల కమలాకర్, కంటె రెడ్డి, చెప్యాల గణేష్, ఉప్పులూటి గణేష్, రాందాస్, గజన్లాల్, భూమా నాయక్, నరేష్ తో పాటుబీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు, సేవాలాల్ మాలా దారులు పాల్గొన్నారు.

# వేములవాడలో బిజెపి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

## భారీగా పాల్గొన్న బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:

ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన దానిలో భాగంగా భారతీయ జవాన్లకు మద్దతుగా పట్టణ బిజెపి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ తిరంగా యాత్ర భీమేశ్వరాలయం నుండి అమరవీరుల స్తూపం వరకు కొనసాగింది ఈ తిరంగా ర్యాలీ లో బిజెపి నాయకులు చెన్నమనేని వికాస్, ప్రతాప రామకృష్ణ, రాపెల్లి శ్రీధర్, ఎర్రం మహేష్, అల్లాడి రమేష్ పెద్ద ఎత్తున బిజెపి కార్యకర్తలు, దేశభక్తులు ఈ తిరంగా ర్యాలీ లో పాల్గొని భారత జవాన్లకు మద్దతు తెలుపుతూ ర్యాలీ కొనసాగించారు.



# మరిమడ్లలో ఫీవర్ సర్వే, డ్రై డే

కొనరావుపేట, ప్రభాతవార్త.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు కొనరావుపేట మరిమడ్ల గ్రామంలో ముందస్తు చర్యల్లో భాగంగా ఫీవర్ సర్వే, డ్రై డే నిర్వహించారు. నీటి నిల్వలను గుర్తించి, ప్రజలకు అవగాహన కల్పించాలని మండల వైద్యాధికారి డాక్టర్ వేణు మాధవ్ సూచించారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంప్ నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ రషీద్, ఎంఎల్‌హెచ్‌పి అరుణ్ చంద్, ఎఎన్ఎం జ్యోతి, పంచాయతీ కార్యదర్శి, ఆశాలు కళావతి, కమలమ్మ తదితరులున్నారు.






## ఉపాధ్యాయులకు వృత్యాంతర శిక్షణ కార్యక్రమం

వేములవాడ ప్రభాతవార్త:



వేములవాడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు ఐదు రోజులపాటు జరుగుతున్న వృత్యాంతర శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం ప్రార్థన సమయంలో వేములవాడ అర్బన్ మండలంలో పనిచేస్తున్న ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులు అందరూ ఆపరేషన్ సింధూర్ విజయవంతమైనందుకు వీర సైనికులకు కృతజ్ఞతలు తెలుపుతూ తరువాత యుద్ధంలో వీరమరణం పొందిన జవాన్ల ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మోనం పాటించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భూక్య బన్నాజీ ,మండల్ రిసోర్స్ పర్సన్ లు కమలాకర్ రెడ్డి, చక్రపాణి ,రామచంద్రం సదానందం ,రాజు, కిషన్ వెంకటేశం, నిర్మల శిక్షణ ఆర్గనైజర్ బొజ్జ కృష్ణ, పట్టణ సిఆర్పి ఆకుల శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో కర్షకుల ఆశలపై నీళ్లు

## చేతికొచ్చిన పంట చేజారి పోతుందని రైతుల ఆందోళన

## మల్లారెడ్డిపేట కొనుగోలు కేంద్రంలో మొలకెత్తిన వరి ధాన్యం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఆరుగాలము కష్టించిన రైతుల కు అకాల వర్షాలు శాపంలా మారాయి. పంట కోతకు వచ్చిన నాటినుండి ధాన్యం విక్రయం జరిగి సరఫరా జరిగేంతవరకు అన్నదాత పరిస్థితి దినదిన గండంలా మారింది. అకాల వర్షాల మూలంగా కర్షకులు ఆశలు నీళ్ళు అవుతున్నాయి. పక్షం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు ప్రాంత రైతులు దిగాలు చెందుతున్నారు. గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం మొలకలొచ్చాయి. కోతలు పూర్తయి కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి నెల రోజులు కావస్తున్నా కొనుగోలు వేగవంతంగా జరిగి సరఫరా జరగకపోవడం ప్రాంత రైతులు నిరాశ చెందుతున్నారు. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కొనుగోలు కేంద్రాలలో నీరు నిలిచి ధాన్యం మొలకెత్తిందని మొలకెత్తిన ధాన్యంతో శుక్రవారం గ్రామానికి చెందిన ఆవుల బిక్షపతి, కాస బాలయ్య, ఆవుల రాజశేఖర్ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలు ఎప్పుడు కురుస్తాయో తెలియక కొనుగోలు కేంద్రాల వద్ద రాత్రింబవళ్లు నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొని ఉందని రైతులు వాపోతున్నారు. కొనుగోలు వేగవంతంగా జరిపి, మొలకెత్తిన ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రాంత రైతులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సింగరేణి ప్రాంతంలో అందరినీ పట్టభద్రులుగా తీర్చిదిద్దటమే లక్ష్యం

-సింగరేణితో అంబేద్కర్ యూనివర్సిటీ చర్చలు
-త్వరలో పూర్తి కార్యాచరణతో ఎంఒయు
అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణి
సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్

గోదావరిఖని,ప్రభాతవార్త:



సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, సమీప గ్రామాలకు చెందిన అందరికీ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా విద్యా అవకాశాలు అందిస్తూ అందరినీ విద్యలో పట్టభద్రులుగా తీర్చిదిద్దడానికి బృహత్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణి, సింగరేణి సంస్థ ఛైర్మన్ ,ఎండీ ఎన్.బలరామ్ వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచనపై కార్మికులను, వారి కుటుంబ సభ్యులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు ఉన్న అవకాశాలపై శుక్రవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ లో చర్చించారు. సింగరేణి ఆధ్వర్యంలో అంబేద్కర్ యూనివర్సిటీ వారి నిర్వహణలో పెద్ద ఎత్తున



విద్యా బోధనకు గల అవకాశాలపై చర్చించారు. త్వరలోనే సమగ్ర ప్రణాళిక రూపొందించి, అంబేద్కర్ యూనివర్సిటీతో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు వారు తెలిపారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అనేక కార్మిక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ మంచి పేరు సాధించిందని కార్మికులు, సమీప గ్రామాల ప్రజల విద్యాభివృద్ధికి తోడ్పడితే అది అన్నిటికన్నా పెద్ద సంక్షేమ కార్యక్రమం అవుతుందన్నారు. సింగరేణి వ్యాప్తంగా బోధనకు అనుకూలమైన భవనాలను కేటాయిస్తే ఓపెన్ యూనివర్సిటీ ద్వారా స్టడీ సెంటర్లను ఏర్పాటు చేయడానికి సంసిద్ధంగా ఉన్నామన్నారు. సింగరేణి వ్యాప్తంగా అందరినీ గ్రాడ్యుయేట్లుగా మార్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. ప్రాజెక్టు ప్రభావిత, నిర్వాసిత ప్రజలకు ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీలు, పోస్ట్ గ్రాడ్యుయేషన్ వంటి కోర్సులు చదివేందుకు సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఆర్థిక సహాయం అందించవచ్చన్నారు.

సింగరేణి ఛైర్మన్,ఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ సింగరేణి కార్మికుల్లో కొందరు ఉన్నత విద్యార్హతలు కలిగి ఉన్నప్పటికీ, ఎక్కువమంది హైస్కూల్, ఇంటర్మీడియట్ వరకు మాత్రమే చదివి ఉన్నారని, పై చదువులు చదవాలన్న ఆసక్తి ఉన్నప్పటికీ అవకాశాలు లేక బాధ పడుతున్నారని, అటువంటి వారి కోసం అంబేద్కర్ యూనివర్సిటీ ద్వారా సింగరేణి వ్యాప్తంగా స్టడీ సెంటర్లను ఏర్పాటు చేసి పై చదువులకు అవకాశం కల్పించాలనే ఉద్దేశం సింగరేణి సంస్థకు ఉందని ఛైర్మన్ పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో ప్రస్తుతం వివిధ హోదాల్లో పనిచేస్తున్న అధికారులు చాలా మంది ఓపెన్ యూనివర్సిటీ ద్వారా పట్టాలను సాధించారని తెలిపారు. తొలిసారిగా సింగరేణి సంస్థను సందర్శించిన వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణిని ఛైర్మన్ మరియు అధికారులు ఘనంగా సన్మానించారు. ఓపెన్ యూనివర్సిటీ నుండి రిజిస్ట్రార్ డాక్టర్ ఎల్.విజయ కృష్ణ రెడ్డి, డైరెక్టర్ (అకాడెమిక్) ప్రొఫెసర్ పుష్ప ఘంటా చక్రపాణి, డైరెక్టర్ (యూ జీ సీడీ ఈ బీ ఎఫైర్స్) ప్రొఫెసర్ పల్లవి కబ్దే, పీ ఆర్ ఓ డాక్టర్ వేణుగోపాల్, సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభాని, జీఎం(హెచ్ఆర్‌డి) రఘు పతి, జీఎం (మార్కెటింగ్) ఎన్.వి రాజశేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లాబ్యూరో,ప్రభాతవార్త:



రానున్న 3 నుంచి 4 రోజులపాటు పెద్దపల్లి జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. వాతావరణశాఖ సూచనల ప్రకారం బంగాళా ఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా మన పెద్దపల్లి జిల్లాలో మే 27 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు, ధాన్యం కొనుగోలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. రైతులు భారీ వర్షాల నేపథ్యంలోఅప్రమత్తంగాఉండాలని,విక్రయించని ధాన్యం భద్రపర్చుకోవాలని,వాతావరణంలో వస్తున్న మార్పులను గమనిస్తూ ఉండాలని, వర్షాలు కురిసే నేపథ్యంలో ధాన్యం తడువకుండా టార్పాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు.

## ప్రయాణికుల ఇబ్బందులు తెలుసుకున్న బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి

మంథని , ప్రభాత వార్త :



సరస్వతి పుష్కరాల నేపథ్యంలో మంథని బస్టాండ్ ప్రాంగణంలో నుండి పుష్కరాలకువెళ్ళే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా మాజీ ఆధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మంథని బస్టాండ్ లో సరస్వతి పుష్కరాలకు కాలుష్యం వెళ్లే భక్తులతో మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరస్వతి పుష్కరాల సందర్భంగా మంథని బస్ స్టేషన్లో ప్రయాణికులకు సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని కాళేశ్వరం ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన టెంట్ కూలిపోయి వర్షం నీటితో బస్ స్టాండ్ ప్రాంగణం నిండిపోయి ఉన్న ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేకుండా అధికారులు ఉన్నారని ఇప్పటికైనా పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించాలని బస్ లకు ఇబ్బంది లేకుండా వేరే జిల్లాల నుండి బస్ లు తెప్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోతారవేని క్రాంతి కుమార్, మండల అధ్యక్షుడు విరబోయిన రాజేందర్, పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్, ఓబీసీ మండల అధ్యక్షుడు రేపక శంకర్,మండల నాయకులు విష్ణు, శంకర్,సంతోష్, జెట్టి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రాయితీపై జీలుగు విత్తనాలు

నరసింహులపేట23.. ప్రభాత వార్త:

రైతులకు సబ్సిడీపై జీలుగు విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జయపురం మండల కేంద్రంలో ఆగ్రో సేవా కేంద్రం ఆధ్వర్యంలో సబ్సిడీపై జీలుగు విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు 30 కేజీల ఒక బస్తాకు ధర 21 37 ఒక్క 30 కేజీలు బస్తా రెండున్నర ఎకరాలకు చల్లవచ్చని కావలసిన రైతులు ఆధార్ కార్డు జిరాక్స్ మరియు పట్టా పాస్ పుస్తకం జిరాక్స్ తీసుకొచ్చి రైతు వేదిక కార్యాలయంలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు

## సీసీ కెమెరాల ఆధారంగా దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తి అరెస్ట్






వివరాలు వెల్లడించిన సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ బస్టాండ్ లాంటి రద్దీగా ఉండే ప్రదేశాలలో ప్రజలు బంగారముతో వెళ్తున్న ప్పుడు అప్రమత్తంగా ఉండాలని పట్టణ సీఐ కృష్ణ తెలిపారు . సీసీ కెమెరాల ఆధారంగా దొంగత నానికి పాల్పడిన వ్యక్తిని శుక్రవారం అరెస్టు చేసి నిందితుడి వివరాలు పట్టణ సిఐ కృష్ణ తెలిపారు.వేల్పుల రాజేశ్వర్ రెడ్డి, కామారెడ్డి జిల్లా గ్రామము ఆరెపల్లి. నిందితుని వద్ద నుండి బంగారు ఆభరణాలు 48.47 గ్రాములు స్వాదిన పరుచుకున్న తెలిపారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ బోయినిపల్లి మండలము జగ్గారావు పల్లి గ్రామానికి చెందిన కొమురయ్య అనే వ్యక్తి ఈ నెల 12 న భార్య తో కలసి సిద్దిపేటలో ఉన్న తన బందువుల పెళ్ళికి వెళ్తుండగా సిరిసిల్ల బస్ స్టాండ్ లో తన భార్య యొక్క హాండ్ బ్యాగ్ లో నుండి 1) బంగారు నల్ల పూసల తాడు, 2) ఒక జత బంగారు చెవుల కమ్మలు 3) బంగారు వంక ఉంగరము 4) బంగారు చైన్ గల డబ్బును గుర్తు తెలియని దొంగలు దొంగిలించినారని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా బస్ స్టాండ్ లో ఉన్న సిసి కేమేరాల ఆధారంగా నిందితుని సిరిసిల్లలోని పెద్దబజారులోని శివాలయం వద్ద అదుపులోకి తీసుకొని దొంగిలించిన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించడం జరగిందన్నారు.మహిళలు బంగారు ఆభరణాలతో ప్రయాణం చేస్తున్నప్పుడు లేదా ఇంటి నుండి బయటకు వెళ్లినప్పుడు కానీ ఎవరినైనా తోడుగా తీసుకువెల్లవలెను . రద్దీ ప్రదేశాలలో, ఇంటి దగ్గరి ప్రదేశాలలో ఎవరైనా కొత్తగా గాని అనుమానముగా కానీ కనపడితే వెంటనే పోలీస్ వారికి సమాచారము అందించాలినీ సూచించారు. ఇంట్లోని బంగారు అభరణాలు, నగదును బ్యాంక్ లాకర్లో భద్రపర్చుకోవడం క్షేమాం అన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 2 కోట్లు మంజూరు

గోదావరిఖని , ప్రభాతవార్త:

రామగుండం నగర పాలక సంస్థ నాలుగవ డివిజన్ కృష్ణానగర్ లో సి సి రోడ్లు నిర్మించడానికి రూ 2.00 కోట్లు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. నాలుగవ డివిజన్ లో పాత రోడ్లు శిధిలం కావడం, కొత్త కాలనీలు అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం సి సి రోడ్లు నిర్మించాలని స్థానిక శాసన సభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు అంచనాలు తయారు చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించగా రామగుండం నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు రూ. 2.00 కోట్ల తో పనులు చేపట్టడానికి అంచనా లు తయారు చేసి సమర్పించారు. ఈ అంచనాలకు జిల్లా కలెక్టర్ ఆమోదం తెలుపడంతో పాటు రూ 2.00 కోట్లు మంజూరు చేస్తూ వెంటనే పనులు చేపట్టడానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా రామగుండం నగర పాలక సంస్థ అధికారులను ఆదేశించారు . సాధ్యమైనంత త్వరగా టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణశ్రీ ని తెలిపారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

తంగళ్ళపల్లి ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో జిల్లా ఫిషరీస్ ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్ అని అన్నారు. అనంతరం సిఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి,మండల అధ్యక్షుడు ప్రవీణ్ లకు లబ్ధిదారులు తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాస రాజేష్,దానవేని పెద్దయ్య, గోనెపల్లి అంజయ్య,దాసరి రాజేశం తదితరులు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త

# రైతులు ధాన్యం తడిసిందని అధైర్యపడవద్దు

**ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తాం**
**కలెక్టర్ సత్య ప్రసాద్**
**ధాన్యం కొనుగోలు కేంద్రాలను**
**పరిశీలించిన జిల్లా కలెక్టర్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





ధాన్యం తడిసిందని రైతులు అధైర్యపడవద్దని చివరి గింజ వరకు తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. జిల్లాలో తడిసిన. ధాన్యం కుప్పలను ఆరబోసి మ్యాచర్ వచ్చిన వెంటనే వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశించారు . శుక్రవారం రోజున బుగ్గారం మండలం మద్దనూరు గ్రామం గ్రామం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. జగిత్యాల జిల్లాలోని తడిసిన ధాన్యం ఆరబోసి మ్యాచర్ వచ్చిన వెంటనే ధాన్యాన్నికొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని కొనుగోలు చేసిన సంచులను నానినట్లయితే వెంటనే బైల్డ్ రైస్ మిల్లర్లకు వెంటనే పంపించాలని అధికారులకు ఆదేశించారు ప్రతిరోజు మిల్లులకు పంపాలి, రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు. కొనుగోలు సెంటర్లలోధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హామా లీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు . మరియు రైతులు అప్రమత్తంగా ఉండాలని, రైతులు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ అన్నారు సెంటర్ ఇంచార్జ్ అధికారులు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట డిసిఓ మనోజ్ కుమార్ డి ఎస్ ఓ జితేందర్ రెడ్డి డి ఎం జితేంద్ర ప్రసాద్ బుగ్గారం తహసిల్దార్ ధర్మపురి ఇన్చార్జ్ తహసిల్దార్ సుమన్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చెయ్యాలి

**-రాష్ట్ర ఉపాధ్యాయ శిక్షణ పరిశీలకులు దుర్గా ప్రసాద్**

గొల్లపల్లి, ప్రభాతవార్త :

విద్యార్థులను ఉన్నతగా తీర్చిదిద్ది ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని తద్వారా నవ సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు మార్గ నిర్దేశకులు కావాలని ఉపాధ్యాయ శిక్షణ రాష్ట్ర పరిశీలకులు దుర్గా ప్రసాద్ పేర్కొన్నారు. గొల్లపల్లి మండల కేంద్రం లోని జిల్లా ఫరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణ తరగతుల ను శుక్రవారం జిల్లా విద్యాధికారి రాము తో కలసి ఆయన పరిశీలించి ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అందులో భాగంగానే ప్రభుత్వ పాఠశాలల ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులందరికీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చెపట్టినట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో మండల విద్యాధికారి జమునా దేవి, సీఆర్‌పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మొదటిరోజు ముగిసిన రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు

**బీసీ, ఎస్సీ ఇంటర్వ్యూల తేదీల్లో మార్పు**
**నేడు బీసీలకు, సోమవారం ఎస్సీలకు, ఇంటర్వ్యూలు**
**ఇంచార్జ్ ఎంపీడీవో యు. నరేష్ కుమార్**

ఎండపల్లి, ప్రభాతవార్త:

నిరుద్యోగులకు జీవనోపాధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి మండలంలో మొదటి రోజు, ఎస్టి ఈబీసీ మైనార్టీ క్రిస్టియన్ లకు నిర్వహించిన ఇంటర్వ్యూలకు యువకులు ఉత్సాహంతో హాజరైనారు, ఇంచార్జ్ ఎంపీడీవో తో పాటు బ్యాంకు అధికారులు పాల్గొని ఇంటర్వ్యూ నిర్వహించారు, మొత్తం దరఖాస్తుదారులు 76 మందికి గాను, 68 మంది హాజరైనారని, మిగతా ఎనిమిది మంది గైర్హాజరైనారని ఇన్చార్జి ఎంపీడీవో యు నరేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు, అలాగే ఉన్నతాధికారుల సూచన మేరకు ఎస్సీ, బీసీ లబ్ధిదారుల ఇంటర్వ్యూల తేదీలను, మార్చడం జరిగిందని, బీసీలకు 28వ తేదీకి జరగనున్న ఇంటర్వ్యూను నేడు 24 కు శనివారానికి కుదించడం జరిగిందని కావున రాజీవ్ యువవికాసం లోన్లకు దరఖాస్తు చేసుకున్న బిసి దరఖాస్తుదారులు మార్పును గమనించి 24.05.2025 శనివారం రోజున హాజరుకావాలనీ, అలాగే ఎస్సీ దరఖాస్తుదారులు మార్పును గమనించి 26.05.2025 సోమవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎండపల్లి యందు తప్పనిసరిగా పైన తెలిపిన ధ్రువీకరణ పత్రాలతో ఆన్లైన్ దరఖాస్తు ఫారం ఆధార్ కార్డు రేషన్ కార్డ్ కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు బ్యాంక్ ఖాతా బుక్ పాన్ కార్డ్ విద్యార్హతలు రెండు ఫోటోలతో ఇంటర్వ్యూలకు హాజరు కావలెను అని వారు కోరారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

ఎండపల్లి ప్రభాతవార్త:



మండలంలో పలు కుటుంబాలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు, మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన ఆరెల్లి ఆకాష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు అలాగే కుశనపల్లి చంద్రయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారిని పరామర్శించారు. వీరి వెంట మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్‌సిడిపై అవగాహన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల పరిధిలోని లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేం ద్రంలో శుక్రవారం ఎన్‌సి డిపై అవగాహన సదస్సు నిర్వహించారు. డబ్ల్యూహెచ్వో ప్రతినిధి శైలేంద్రనాథ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీపీ, షుగర్, క్యాన్సర్ సంబంధించిన వ్యాధులపై ఏఎన్ఎంలు మరియు వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైజాగ్ గారి వేణుగోపాల్ రెడ్డి, సిహెచ్ రమేష్, వినోద్ లతోపాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వహించాలి

**జిల్లా విద్యాశాఖ ప్రత్యేక అధికారి దుర్గాప్రసాద్**

ధర్మపురి, ప్రభాతవార్త:



ప్రభుత్వ ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వహించాలని జగిత్యాల జిల్లా విద్యాశాఖ ప్రత్యేక అధికారి, మోడల్ స్కూల్ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ అన్నారు. ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులనుండి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని శుక్రవార జిల్లా విద్యాధికారి రాముతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల నైపుణ్యాలను పెంపొందించేందుకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను సద్వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఎంఈఓ సీతాలక్షి ్మ, ఏపీఓ రమణ సిబ్బంది ఉన్నారు.

# ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వహించాలి

**జగిత్యాల జిల్లా విద్యాశాఖ ప్రత్యేక అధికారి దుర్గాప్రసాద్**

ధర్మపురి, ప్రభాతవార్త:



ప్రభుత్వ ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వహించాలని జగిత్యాల జిల్లా విద్యాశాఖ ప్రత్యేక అధికారి, మోడల్ స్కూల్ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ అన్నారు. ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులనుండి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని శుక్రవార జిల్లా విద్యాధికారి రాముతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల నైపుణ్యాలను పెంపొందించేందుకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను సద్వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఎంఈఓ సీతాలక్ష్మి, ఏపీఓ రమణ సిబ్బంది ఉన్నారు.

# నేటి నుండి భూముల రీ సర్వే ప్రారంభం

.బీర్ పూర్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని కోమన్ పల్లి గ్రామం భూముల రీ సర్వే పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఎంపిక చేయబడింది. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా నేడు గ్రామంలో భూభారతి ద్వారా చేపట్టబోయే సర్వేకు సంబంధించి అవగాహన కార్యక్రమాన్ని గ్రామంలో నిర్వహించడానికి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, రెవెన్యూ బృందం హాజరవుతున్నట్టు గ్రామ గిర్ధవర్ శ్రీనివాస్ తెలిపారు. సర్వే కి సంబంధించినరాష్ట్రంలో మొత్తంగా ఐదు గ్రామాలలో పైలెట్ ప్రాజెక్టులో భాగంగా భూముల రిసర్వే చేపడుతున్న సందర్భంగా జగిత్యాల జిల్లా లోని కోమన్ పల్లి గ్రామాన్ని భూముల రీ సర్వే కోసం ఎన్నుకున్నారు. నేటి నుండి గ్రామంలో సర్వయర్ల బృందం రెవిన్యూ బృందం కలిసి భూముల రిసర్వే చేపడతారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకొని పైలెట్ పద్ధతిలో భూముల రీ సేర్వే కు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ మోడ్రనైజేషన్ ప్రోగ్రాం మార్గదర్శకాలకు అనుగుణంగా డ్రోన్లు లేదా ప్యూర్ గ్రౌండ్ ట్రూత్ పద్ధతి ద్వారా ఎంపిక చేయబడిన గ్రామంలో సర్వే నిర్వహించనుంది.

# విత్తనాలను నిబంధనలు పాటిస్తూ విక్రయించాలి

**-విత్తనాల స్టాక్ ప్రణాళికాబద్ధంగా అందుబాటులో పెట్టుకోవాలి**

**-రైతులకు నష్టం కలిగిస్తే నిర్దాక్షిణ్యంగా కఠిన చర్యలు**

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లాలోని రైతులకు నిబంధనలను పాటిస్తూ విత్తనాలను విక్రయించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమావేశ మందిరంలో విత్తనాల విక్రయం లో ఈ పాస్ యంత్రాల వినియోగంపై ర్కిటెలర్లకు నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి కరుణాకర్, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేటి అవినాష్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి జిల్లాలో విత్తనాల డీలర్లు నిబంధనలు పాటిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే అమ్మాలని, రాబోయే సీజన్‌లో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు.



వానాకాలం పంటకు అవస రమైన ఎరువులు, డీఏపి టన్నుల స్టాక్ అందుబాటులో ఉందని, డీలర్ల వద్ద ఉన్న స్టాక్ వివరాలను ఈ పాస్ యంత్రాల్లో అప్ డేట్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఎరువుల లభ్యత పై అసత్య ప్రచారాలు వ్యాప్తి చెందకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. గ్రీన్ మ్యాన్యుర్ స్టాక్ ను కూడా ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని అన్నారు. రైతులకు ఎరువులు విత్తనాలు విక్రయించే సమయంలో పంట కాలాన్ని రెండు వారాల పాటు ముందుకు జరుపడం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ కోరారు. నకిలీ విత్తనాలు అమ్మే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేటి అవినాష్ రెడ్డి మాట్లాడుతూ, రైతులకు నేరుగా రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ నుంచి నాణ్యమైన విత్తనాలు అందే విధంగా కృషి చేస్తున్నామని, డీలర్లు సైతం ఈ విషయంలో పూర్తి స్థాయి సహాకారం అందించాలని అన్నారు. రైతులకు ఎక్కడ నష్టాలు రాకుండా నాణ్యమైన విత్తనాలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మేనేజర్ విష్ణువర్ధన్ రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, మండల వ్యవసాయ అధికారులు, డీలర్లు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**-ఓపి రిజిస్టర్ పరిశీలన**

**-సహజ ప్రసవాలను పెంచాలి**

**-ఆరోగ్య మహిళను వినియోగించుకోవాలి**



చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలాసపతి శుక్రవారం ఆకస్మికతనికి చేశారు ఈ మేరకు ఆసుపత్రిలోని ఓపి రిజిస్టర్ నుక్షుణ్ణంగా పరిశీలించారు రోజు ఆసుపత్రికి ఎంతమంది వస్తున్నారని ఆరా తీశారు అనంతరం వచ్చిన రోగులకు మందులు ఏ విధంగా ఇస్తున్నారు అని తెలుసుకున్నారు ఫార్మసీలో మందులు ఉన్నాయా లేవా అని తెలుసుకొని ఫార్మసీ రూములు పరిశీలించారు అనంతరం ల్యాబ్ సందర్శించి రోజువారీగా టెస్టులు చేస్తున్నారని తెలుసుకున్నారు దానికి సంబంధించిన రిజిస్టర్లు పరిశీలించారు బిపి మధుమేహ ము ఉన్నవారు ఇక్కడే వైద్య పరిస్థులను నిర్వహించుకొని ఉచితంగా మందులను పొందాలని సూచించారు 13 సంవత్సరాలు పైబడిన మహిళలు ఆరోగ్య మహిళలు తప్పకుండా వైద్య పరీక్షలు చేపించుకొని ఉచితంగా మందులను వాడాలని సూచించారు ఆరోగ్యం మహిళ కార్యక్రమం వివరాలను మండల వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు ఆసుపత్రిలో ఉన్న పేషెంట్లను పలకరించి ఆసుపత్రిలో అందిస్తున్న సేవలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు సహజ ప్రసవాలను పెంచాలని వైద్యులకు సూచించారు ప్రసూతి గదిని క్షుణ్ణంగా పరిశీలించి వసతులను తెలుసుకున్నారు మండలంలో ఉన్న గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు మండలం నుండి ఎక్కువ సంఖ్యలో సహజ ప్రసవాలను ఇదే ఆసుపత్రిలో జరిగేలా చర్యలు తీసుకోవాలని వైద్యులకు సూచించారు ఆరోగ్యం మహిళ లో భాగంగా మహిళలందరూ ఉచితంగా పరీక్షలను చేయించుకొని మందులను వాడాలని సూచించారు ఆస్పత్రిలో అందిస్తున్న సేవలను అభినందించారు ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్ సాజిద మండల తహసీల్దార్ ఈ నవీన్ కుమార్ మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీ కీర్తన ఎంపీడీవో వేణుగోపాలరావు డాక్టర్ సురేందర్ ఆసుపత్రి సిహెచ్ఓ వెంకటస్వామి సూపర్వైజర్ జి శ్రీదేవి ఎం ఎల్ హెచ్ పి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు

**అధికంగా ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**రామగుండం మెడికల్ కళాశాలలో సమీక్ష**



గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణి స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం వైద్య కళాశాలను సందర్శించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు అందించే వైద్య సేవలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రులలో అధికంగా ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సాధారణ ప్రసవాల వైపు గర్భిణీ మహిళలను ప్రోత్సహించాలని, వారికి అవసరమైన కౌన్సిలింగ్ అందించాలని కలెక్టర్ తెలిపారు. మొదటి కాన్పులో సిజేరియన్ ఆపరేషన్లు వీలైనంత వరకు తగ్గించాలని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ స్త్రీల ఏఎన్సి రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా 100శాతం పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ స్త్రీలకు టీకాలు పూర్తి స్థాయిలో వేయాలని, కాన్పుకు దగ్గరగా ఉన్న గర్భిణి మహిళలను ఆశా వర్కర్ల ద్వారా ఫాలో అప్ చేయాలని, పెయిన్ రాగానే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు జనరల్ ఆసుపత్రిలో అందించే వైద్య సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం గోదావరిఖని లో నిర్మాణం జరుగుతున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను సందర్శించి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, శారదా నగర్‌లోని నర్సింగ్ కళాశాలను సందర్శించి, తరగతి గదులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హిమ బిందు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, హెచ్ఓడిలు డాక్టర్ అరుణ, డాక్టర్ శ్రీదేవి, ఆర్ఎంఓ డాక్టర్ రాజు, డాక్టర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారులు నిబంధనలు అతిక్రమించొద్దు

**-రైతులు ఎరువులు కొనేందుకు ఆధార్ తీసుకెళ్లాలి**

**-పంట చేతికొచ్చే వరకు రసీదు భద్రపరుచుకోవాలి**

**కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:





ఫర్టిలైజర్ వ్యాపారులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గాంధీ రోడ్డు మార్గంలో పలు ఎరువుల దుకాణాలు, గోదాములను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి విత్తనాల నిల్వ, అమ్మకాలకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్ మిషన్ ద్వారా మాత్రమే విక్రయించాలని డీలర్ కు సూచించారు. బ్లాక్ మార్కెటింగ్ ఆశ్రయించరాదని అన్ని ఎరువులు, విత్తనాలను గరిష్ట చిల్లర ధర ప్రకారమే విక్రయించాలని ఆదేశించారు. అవసరాన్ని బట్టి ఎరువులు నిల్వ చేసుకోవాలని సూచించారు. దుకాణంలో ఉన్న ఎరువులు, విత్తనాల ధరలతో బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.రైతులు ఎరువులు కొనేందుకు ఆధార్ వెంట తెచ్చుకోవాలన్నారు. పంట చేతికి వచ్చేవరకు రసీదును భద్రపరుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఏడీఏ కె. రణధీర్ కుమార్, కరీంనగర్ అర్బన్ ఏవో హరిత, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ల విషయంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలి

**-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

ధర్మపురి,ప్రభాతవార్త:





వరి ధాన్యం తడవడంతో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వరి కొనుగోళ్ళు సజావుగా సాగేలా సంబంధిత అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడిసిన ధాన్యం కుప్పలను ఆరబోసి,మ్యాచర్ వచ్చిన వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు.కొనుగోలు చేసిన దాన్యం బస్తాలు తడిసినట్లయితే వెంటనే వాటిని బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని పేర్కొన్నారు. ధాన్యాన్ని తరలించే విషయంలో లారీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి వివరాలను ల్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, హమాలీల సమస్య లేకుండా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులు,అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన వెంట డి సి ఒ మనోజ్ కుమార్, డి ఎస్ ఓ జితేందర్ రెడ్డి,డి ఎం జితేంద్ర ప్రసాద్, డిప్యూటీ తహసిల్దార్ సుమన్ తదితరులు ఉన్నారు.